ధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది:04-02-2010 గురువారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, | సెక్రటరీ,
విజయవాడ, తేది: 27-01-2010. | విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా

1/244-ది.30-10-09 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు మరియు ది.31-10-09 శనివారము ఉదయం గం.10.30 ని.లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/245- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/246- శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ డివిజన్ కార్పోరేటర్ పటమట ఏరియాలో షుమారు 80 మాంసము విక్రయించు షాపులు కలవనియు వీరందరూ తమ మేకలను గానీ, గొర్రెలను గానీ కబేళాకు తీసుకువెళ్లుటకు 16 కిలోమీటర్ల దూరము వెళ్లవలసి వచ్చుచున్నదని తెలుపుచూ పటమట ప్రాంతములో ఒక కబేళాను కట్టించవలసినదిగా కౌన్సిల్ వారి ముందు పెట్టిన ప్రతిపాదనపై, కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.284, తేది: 23-8-2008 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు. దరిమిలా ఈ విషయమును పరిశీలించడమైనది. సదరు ప్రతిపాదనలో కోరినట్లు కబేళాను పటమట ప్రాంతములో నిర్మించుటకు పటమట ప్రాంతములో ఏ విధమైన ప్రభుత్వ మరియు మునిసిపల్ ఖాళీ స్థలములు లేవని తెలుపుతూ తగు సమాచారము నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.G2-146921 / 09).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.186, తేది: 31-10-2009 నందు వాయిదా వేయడమైనది)

4/247- విజయవాడ నగరపాలక సంస్థ నందలి అజిత్ సింగ్ నగర్ 54వ డివిజన్ 94, 97, 99 బ్లాకుల మధ్యలో వడ్డెర కాలనీలో వున్న ఖాళీ స్థలమును శ్రీ వేముల అంకేశ్వరరావు గారు సదరు పార్కును తమ స్వంత ఖర్చుతో అభివృద్ధి చేసినారు. కనుక సదరు పార్కునకు వారి తల్లిదండ్రుల పేరైన "శ్రీ వేముల వెంకటేశ్వర్లు, సైదమ్మ వియం.సి.పార్కు"గా నామకరణముగా చేయవలసినదిగా కోరినారు.

కావున, అభివృద్ధి చేయబడిన సదరు పార్కునకు "శ్రీ వేముల వెంకటేశ్వర్లు, సైదమ్మ వి.యం.సి. పార్కు" గా నామకరణము చేయు విషయము ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారి ముందుంచగా ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.5/33, తేది.10-11-2009 నందు ఆమోదించడమైనది. కావున ఈ విషయముపై తదుపరి చర్య నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.హెచ్1-46461/2007)

5/248- విజయవాడ సబ్-కలెక్టర్ గారు వారి లేఖ నెం.A8-2431/2008, తేది.04-01-2009లో మొగల్రాజపురం, వార్డు నెం.11, బ్లాకు నెం.4, ఎన్.టి.ఎస్.నెం.94లో గల య.0.25 సెంట్లు స్థలమును APSPDCL (ఎలక్ట్రిసిటీ) వారికి 33/11 KV సబ్-స్టేషన్ నిర్మించుకొనుటకు సదరు భూమి బదలాయింపుకు అనుమతి కోరియున్నారు. సదరు ఎన్టి.ఎస్.నెం.94లో మొత్తము స్థలము 918.00 చ.గజములు నగరపాలక సంస్థ వారి స్వాధీనములో ఓపెన్ స్పేసుగా ఉన్నది మరియు సదరు స్థలములో పార్కును అభివృద్ధి చేయడమైనది. తదుపరి సూపరింటెండింగ్ యింజనీరు (ఆపరేషన్), APSPDCL వారు వారి లేఖ నెం.SE/739/2009, తేది.29-07-2009లో మొగల్రాజపురం ఏరియాలో వై.పి.రావు హాస్పిటల్ రోడ్డు కెనాల్ బ్యాంక్ సైటు అనగా ఎన్.టి.ఎస్.నెం.94లో గల స్థలమును, మరియు మధురానగర్ వాటర్ ట్యాంక్ వార్డు నెం.14, ప్లాటు నెం.29, న్యూ టౌన్ సర్వే నెం.1/Partలో గల స్థలమును 33/11 KV సబ్-స్టేషన్స్ నిర్మించుకొనుటకు కేటాయించవలసినదిగా కోరినారు. అందుకుగాను ఈ ఆఫీసు లేఖ జి2-101506/2009, తేది.19-08-2009 గల లేఖలో వై.పి.రావు హాస్పిటల్ రోడ్డు కెనాల్ బ్యాంక్ సైటు అనగా ఎన్.టి.ఎస్.నెం.94లో గల 918.00 చ.గజముల స్థలమును ఈ క్రింది నిబంధనలకు లోబడి కేటాయించబడునని సూపరింటెండింగ్ యింజనీరు, APSPDCL వారికి వ్రాయడమైనది.

1. కేటాయించబడు స్థలము చుట్టూ కాంపౌండు వాల్ వారే నిర్మించుట.
2. సదరు సైటు కాస్టు ఒక గజమునకు రూ.14,000/-లు చొప్పున 918.00 చ.గజములకు గాను రూ.1,28,52,000/-లు నగరపాలక సంస్థకు చెల్లించుట.

(లేదా)

3. రూ.1,28,52,000/-లకు సరిపడు నగరపాలక సంస్థ వారి ఎలక్ట్రికల్ బిల్లులు అడ్జస్ట్‌మెంట్ చేయుట.

కానీ సూపరింటెండింగ్ యింజనీరు, APSPDCL, విజయవాడ వారు వారి లేఖ నెం.SE/O/VJA/Tech/SBE-I/F/D.NO.945/2009, తేది.15-09-2009లో మొగల్రాజపురం ఏరియాలో పెరుగుచున్న అవసరముల దృష్ట్యా పవర్ సప్లై చేయుటకు 33/11 KV సబ్-స్టేషన్ నిర్మించుటకు ఎన్.టి.ఎస్. నెం.94లో గల స్థలము 918.00 చ.గజముల స్థలమును ఉచితముగా కేటాయించవలసినదిగా కోరినారు.

కనుక, సదరు వార్డు నెం.11, బ్లాకు నెం.4, ఎన్.టి.ఎస్. నెం.94లో గల 918.00 చ.గజముల స్థలమును APSPDCL వారికి ఉచితముగా కేటాయించు విషయములో తగు నిర్ణయము చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-101546/2009)

6/249- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని న్యూ హెచ్.బి. కాలనీ కీప్ వెల్ అసోసియేషన్ పార్కు కమిటీ వారు ది.09-08-2009న పార్కు కమిటీ ప్రెసిడెంటు గారి ఆధ్వర్యములో ఈ దిగువ తెలిపిన తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించియున్నారు.

కీప్ వెల్ అసోసియేషన్ పార్కు నందు మధ్య భాగములో ఉన్న లాన్ నయు ఒక గడియారం స్థంభం (క్లాక్ టవర్) శ్రీ జె.డి.రావు గారి సహకారముతో ఏర్పాటు చేయుటకు మరియు దాని చుట్టూ అభివృద్ధికి అగు ఖర్చు మొత్తం శ్రీ జె.డి.రావు గారు భరించుటకు తీర్మానించివున్నారు.

కావున సదరు గడియారం స్థంభం (క్లాక్ టవర్) కీప్ వెల్ అసోసియేషన్ పార్కు నందు ఏర్పాటు చేయుటకు గాను అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.హెచ్1-153155/2009)

7/250- శ్రీమతి మేరి సుజ్నాని, గ్రేడ్-1 హిందీ పండిట్ డి8.9.2009న ఆఫీసు వారు యిచ్చిన ఉత్తర్వులు పునఃపరిశీలించవలసినదిగా గౌరవనీయులైన మేయరు గారికి దరఖాస్తు చేసుకొనియున్నారు. సదరు దరఖాస్తు నందు ఆమె ట్యుబర్‌క్లోసిస్ వ్యాధితో బాధపడుచున్నానని వైద్యుల వద్ద చికిత్స పొందుచున్న కారణముగా ఆఫీసు వారిచ్చిన అభియోగములకు సరియైన సంజాయిషీ యివ్వలేకపోయినానని మరియు విధులకు హాజరుకాలేకపోయినానని తెలియజేయుచున్నారు. మరియు ఆమె ఆఫీసు వారు జారీ చేసిన ఉత్తర్వులు పున: పరిశీలించి, ఆర్థిక, ఆరోగ్య పరిస్థితులు కూడా గమనించి ఆమెను తిరిగి విధులలోనికి తీసుకొనవలసినదిగా అప్పిలేట్ అథారిటీ అయిన నగరపాలక సంస్థ కౌన్సిలు వారిని కోరినారు.

శ్రీమతి మేరి సుజ్నాని, గ్రేడ్-1 హిందీ పండిట్‌గా M.K. బేగ్ హైస్కూలు నందు పనిచేయుచూ ది.27.01.2004 నుండి 31.08.2004 వరకు శెలవు పంపినారు. సదరు మెడికల్ మరియు అర్జితపు సెలవు Rc.K2-13859/04, ది. 21-08-2004 ఉత్తర్వులందు మంజూరు చేసినారు.

శ్రీమతి మేరి సుజ్నాని, గ్రేడ్-1 హిందీ పండిట్ ది.01-09-2004 నుండి ఏ విధమైన శెలవు దరఖాస్తు లేకుండా విధులకు గైర్హాజరు అయినారు. సదరు విధులకు గైరుహాజరు అయినందుకు ఆమెను విధుల నుండి Rc.N1-18582/08 ప్రకారము సస్పెండ్ చేసినారు. ఆమె ఇంటి అడ్రస్ నందు లేకపోవుట వలన సదరు ఉత్తర్వులు ఇంటి గోడకు అంటించడమైనది. తదుపరి Rc.K3-18582/05, ది22-12-2005 ప్రకారము చార్జి మెమో ఇవ్వటమైనది. ఇంటి అడ్రస్ నందు ఆమె లేకపోవుట వలన చార్జిమెమో ఉత్తర్వులు జారీచేయబడలేదు. CCA Rules A.P.1991 ప్రకారము ఈనాడు పేపరు నందు ది.25.3.2006న 15 రోజుల గడువు లోపల విధులకు హాజరుకావలెనని, లేనియెడల విధుల నుండి తొలగించబడునని తెలియజేయుచు ప్రకటన యివ్వడమైనది.

ఆ తదుపరి ది.7.6.2006న శ్రీమతి మేరి సుజ్నాని, గ్రేడ్-1 హిందీ పండిట్ సంజాయిషీ నందు తన అనారోగ్య కారణముల వలన 01.09.2004 నుండి 22.04.2006 వరకు విధులకు హాజరు కాలేదనియు వేసవి శెలవుల అనంతరము ది.12.06.2006 నుండి విధులకు అనుమతించవలసినదిగా కోరుచు మెడికల్ సర్టిఫికెట్ జతచేసి అర్జీని పంపినారు.

శ్రీమతి మేరి సుజ్నాని, గ్రేడ్-1 హిందీ పండిట్ గారు మరల డి03.01.2009 నాటి అర్జీ నందు 1.9.2004 నుండి ఆమె అనారోగ్య కారణముగా విధులకు హాజరు కాలేదనియు మరియు ది.1.6.2006వ తేదీన మెడికల్ సర్టిఫికెట్‌తో విధులకు హాజరు అగుటకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకొనినానని, కాని అప్పటికి ఆమె ఆరోగ్యము మెరుగుపడని కారణముగా రాలేక పోయినానని తెలియపరచుచూ ది.3.1.2009 నుండి విధులకు అనుమతించవలసినదిగా కోరినారు.

ఆఫీసు వారు CCA Rules 20 ప్రకారము శ్రీమతి మేరి సుజ్నాని, గ్రేడ్-1 హిందీ పండిట్ గారి మీద అభియోగించబడిన అభియోగము విచారణ నిమిత్తమై ఉప ఉద్యానవన శాఖాధికారి గారిని విచారణాధికారిగా నియమించడమైనది. సదరు విచారణాధికారి ది.30.5.2009న వారి ఎంక్వయిరీ రిపోర్టును సమర్పించినారు. సదరు రిపోర్టు నందు శ్రీమతి మేరి సుజ్నాని, గ్రేడ్-1 హిందీ పండిట్ వారిపై మోపిన అభియోగములు నిజమని నిర్ధారించడమైనది. తదుపరి ఆఫీసు వారు విచారణాధికారి రిపోర్టు ననుసరించి మరియు లభ్యమైన ఆధారముల బట్టి G.O.Ms.No.128, ది.01-06-2007 ప్రకారము శ్రీమతి మేరి సుజ్నాని, గ్రేడ్-1 హిందీ పండిట్‌ను ది.1.9.2004 నుండి విధులకు గైరుహాజరు అయిన కారణముగా విధుల నుండి రాజీనామా చేసినట్లు Rc.K3-18582/05, dt.8.6.2009న ఉత్తర్వులు జారీ చేయడమైనది. ప్రభుత్వ ఉద్యోగి ఒక సంవత్సర కాలము ఏ విధమైన అనుమతి లేకుండా విధులకు గైరుహాజరయిన, ఉద్యోగము నుండి రాజీనామా చేసినట్లుగా

భావించబడును G.O.Ms.No.128, ది.01-06-2007లో తెలియజేయబడియున్నది. శ్రీమతి మేరి సుజ్నాని, గ్రేడ్-1 హిందీ పండిట్ గారు డి12.6.2004 నుండి ది.2.1.2009 వరకు ఏ విధమైన శెలవు దరఖాస్తు లేకుండా 4 సంవత్సరముల 7 నెలలు గైరుహాజరు అయినారు మరియు ది 27.1.2004 నుండి ది.2.1.2009 వరకు వరుసగా విధులకు గైరుహాజరు అయినారు. కావున G.O.Ms.No.128, ది.01-06-2007లో సూచించిన నిబంధనల ప్రకారము ఆమెను ఉద్యోగము నుండి రాజీనామా చేసినట్లుగా ఉత్తర్వులు జారీ చేయడమైనది. ఆఫీసువారు శ్రీమతి మేరి సుజ్నాని, గ్రేడ్-1 హిందీ పండిట్పై, పై తెలిపిన కారణముగా తీసుకున్న చర్యలు సరియైనవి. ఆ విధముగా వ్రాసిన ఆఫీసు సూచన కౌన్సిలు వారి పరిశీలనార్థం ఉంచడమైనది. (Rc.K2-118582/05)

8/251- శ్రీ యస్.వి.సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టరు గారు తమ అర్జీ నందు తనకు ఈ ఆఫీసు వారి ఉత్తర్వులు ఆర్.సి.సి1-133853/2009, ది.10-09-2009 నందు విధుల యందు నిర్లక్ష్యముగా వ్యవహరించినందున రెండు వార్షిక యింక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేసి యున్నారనియూ, కావున తనకు నిలుపుదల చేసిన 2 యింక్రిమెంట్లను రద్దుచేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ యస్.వి.సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టరు 22వ డివిజను నందు పనిచేయు సందర్భములో శ్రీ జె.విశ్వనాధ్, పి.హెచ్.వర్కరు 2 విధములుగా విధుల యందు చేరినట్లుగా తప్పుడు సమాచారము యిచ్చియున్నారు. సదరు పి.హెచ్.వర్కరు ది.01-05-2008 నందు విధులలోనికి చేరగా శ్రీ యస్.వి.సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టరు గారు ది.16-08-2008న ఆ డివిజను నందు పనిచేయనప్పటికీ శ్రీ జె.విశ్వనాద్, పి.హెచ్.వర్కరు ది.16-08-2008 నుండి విధులలోనికి చేరినట్లుగా రిపోర్టు యిచ్చివున్నారు. మరియు సదరు వర్కరు పనిచేసిన కాలమునకు మస్తరు ఆఫీసు వారికి సమర్పించక జీతము బిల్లు చేయుటలో నిర్లక్ష్యముగా వ్యవహరించినందున ఆఫీసు వారి నియమ నిబంధనలకు ప్రకారము మరియు ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్సు ప్రకారము ఎంక్వైయిరీ నిర్వహించడమైనది. సదరు ఎంక్వైయిరీ నందు శ్రీ యస్.వి.సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టరు 22వ డివిజను విధుల యందు నిర్లక్ష్యముగా వ్యవహరించినారనియూ మరియు సదరు వర్కరు జాయినింగు రిపోర్టు రెండు విధములుగా ది.01-05-2008 మరియు ది.16-08-2008న చేరినట్లుగా ఆఫీసు వారికి తప్పుడు సమాచారమును తెలియజేసినారని సదరు శానిటరీ యిన్స్పెక్టరుపై మోపబడిన అభియోగములు రుజువు కాబడినవి. ఆఫీసు వారి నియమ నిబంధనల ప్రకారము మరియు ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ కాండక్టు రూల్సు నెం9 ప్రకారము మరియు హెచ్.యం.సి. యాక్టు నెం.141 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారికి వర్తించు అధికారముల ప్రకారము శ్రీ యస్.వి.సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టరునకు రెండు వార్షిక యింక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదలచేయుచూ ది.10-09-2009న ఉత్తర్వులు జారీచేయడమైనది.

శ్రీ యస్.వి.సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టరు గారు తనపై విధించిన రెండు యింక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదలచేసిన ఉత్తర్వులను రద్దుపరచవలసినదిగా కోరియున్నారు.

కావున శ్రీ యస్.వి. సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టరుపై విధించబడిన రెండు యింక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేసిన ఉత్తర్వులపై తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C1-133853/2009)

9/252- విజయవాడ నగరపాలక సంస్థ నందు జూనియర్ అసిస్టెంటుగా పనిచేయుచున్న శ్రీ కె. వినయ్ కుమార్ తన అర్జీలో తాను అక్కౌంట్సు సెక్షను నందు బి13 గుమాస్తాగా పనిచేయుచున్నానని, తన విధులలో భాగముగా ఉద్యోగము నందు క్రొత్తగా చేరిన వారికి ఆఫీసు వారు నిర్ణయించిన విధి విధానము ప్రకారము ఎంప్లాయి కోడ్ నెంబరు మంజూరు చేయుచున్నాననియు, తనను అకారణముగా సస్పెండు చేసి, రూల్సుకు విరుద్ధముగా రెండు వార్షిక ఇంక్రిమెంటులను శాశ్వత ప్రాతిపదికన నిలుపుదల చేసినారనియు, తనకు విధించిన శిక్షను రద్దు పరచవలసినదిగా సెక్షను 141 హెచ్.యం.సి. యాక్టు క్రింద కౌన్సిలు వారిని కోరినారు.

22వ శానిటరీ డివిజను నందు, ది.01-05-2008 నుండి పి.హెచ్.వర్కరుగా పనిచేయుచున్న శ్రీ జుగుపిల్లి విశ్వనాథ్ ది.01-05-2009న మరణించు వరకు జీత భత్యములు చెల్లించలేదని అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన కంప్లయింటుపై అదనపు కమీషనరు (ప్రాజెక్ట్సు) గారు విచారించగా, సదరు ఉద్యోగి ఉద్యోగము చేరినప్పటి నుండి చనిపోయేంత వరకు అతని సర్వీసు రిజిష్టరును ప్రారంభించలేదనియూ, జీత భత్యములు చెల్లించలేదనియూ మరియు సదరు వర్కరు చనిపోయిన పిదప సంబంధింత గుమస్తా అయిన శ్రీ కె.వినయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంటు ఎంప్లాయి కోడ్ నెంబరును మంజూరు చేసినారని తెలియవచ్చినది.

సదరు ప్రిలిమినరీ ఎంక్వయిరీ రిపోర్టు ఆధారముగా సంబంధిత జూనియర్ అసిస్టెంటు శ్రీ కె.వినయ్‌కుమార్ మరియు శానిటరీ ఇన్స్పెక్టరులను ది.03-07-2009న సస్పెండు చేయడమైనది. క్రొత్తగా ఉద్యోగము నందు చేరిన శ్రీ జుగుపిల్లి విశ్వనాథ్, పిహెచ్.వర్కరుకి ఎంప్లాయి కోడ్ నెంబరు మంజూరు చేయు విషయములో నిర్లక్ష్యముగా వ్యవహరించినందులకు గాను, శ్రీ కె.వినయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంటుకి ఎ.పి. సిసి.ఏ. రూల్సు 1991 ప్రకారము ది.22-08-2009న చార్జి మెమో జారీ చేయడమైనది.

శ్రీ కె.వినయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంటు ఇచ్చిన సంజాయిషీపై అదనపు కమీషనరు (జనరల్) గారు ఎంక్వయిరీ నిర్వహించగా, అతనిపై మోపబడిన అభియోగములు నిజమని నిర్ధారించబడుట వలన రెండు సంవత్సరముల వార్షిక ఇంక్రిమెంటులను శాశ్వత పద్ధతిపై నిలుపుదల చేయుచూ ది.10-09-2009న ఉత్తర్వులు జారీచేయడమైనది.

క్రొత్తగా విధులలో చేరిన ఉద్యోగికి వెంటనే ఎంప్లాయి కోడ్ నెంబరు మంజూరు చేయవలసియున్నది. శ్రీ జుగుపిల్లి విశ్వనాథ్, పిహెచ్.వర్కరు మరణించిన పిదప కోడ్ నెంబరు మంజూరు చేయుట అనేది శ్రీ కె.వినయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంటు విధులలో కనబర్చిన నిర్లక్ష్యము, బాధ్యతారాహిత్యముగా కనిపించుచున్నది. విధి నిర్వహణలో అలక్ష్యముగా వ్యవహరించినప్పటికి అతనికి విధించిన శిక్ష స్వల్పమైనది. దీనిని తగ్గించనవసరములేదు.

ఆంధ్రప్రదేశ్ సి.సి.ఏ. రూల్సు 1991 ప్రకారము, ఆఫీసు వారు విధించిన (రెండు సంవత్సరముల వార్షిక ఇంక్రిమెంటులను శాశ్వత పద్ధతిపై నిలుపుదల) శిక్షపై సకాలములో అప్పీలు పెట్టుకొన్నందున శ్రీ కె.వినయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంటు వారికి విధించిన శిక్షను రద్దుపరచు విషయములో తగు నిర్ణయము తీసుకొనుటకుగాను వ్రాసిన ప్రియాంబులు కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.C24-165597/2009)

10/253- విజయవాడ నగరపాలక సంస్థ యందు 31ఎ శానిటరీ డివిజన్ నందు ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్స్పెక్టరుగా పనిచేయుచున్న శ్రీ ఎన్. వెంకట రమణ ది15-07-2009న మధ్యాహ్నం కౌన్సిల్ హాలు నందు చెత్త "చెత్త రహిత నగర ప్రణాళికపై" నిర్వహించిన సమావేశానికి మధ్యం సేవించి హాజరైనారు. ఆ విధంగా సమావేశానికి మధ్యం సేవించి హాజరగుట ఆంధ్రప్రదేశ్

సివిల్ సర్వీసెస్ రూల్స్ 1964కు విరుద్ధము. అందులకుగాను శ్రీ ఎన్‌వి.రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టరు గారిని ది.17-07-2009న విధుల నుండి సస్పెండ్ చేయడమైనది. విధుల యందు నిర్లక్ష్యముగా వ్యవహరించినందున ఆంధ్రప్రదేశ్ సిసి.ఏ. రూల్స్ 1991 ప్రకారము సదరు శానటరీ ఇన్‌స్పెక్టరుకు ఛార్జి మెమోను ది.27-07-2009న ఇవ్వటమైనది.

శ్రీ ఎన్.వెంకట రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టరు గారు ది.30-07-2009వ తేదీన గల సంజాయిషీలో తను బ్లడ్ షుగరు వ్యాధితో బాధపడుచున్నాననియూ, తనకు తెలియకుండానే కళ్ళు తిరిగి పడిపోతాననియూ, యిదివరలో కూడా మధూ కళా మండపము వద్ద కూడా పడిపోయినాననియూ అతని మోటారు సైకిల్ కూడా పోయినదనియూ, డాక్టరు గారి సర్టిఫికెట్లు కూడా జతపరచినారు.

సదరు సంజాయిషీపై ఎంక్వైరీ ఆఫీసరుగా రీజినల్ ఫైర్ ఆఫీసరు గారిని నియమించి విచారించగా సదరు అభియోగములు నిజమని నిర్ధారింపబడినవి.

ఎంక్వైరీ ఆఫీసరు రిపోర్టు ననుసరించి శ్రీ ఎన్.వెంకట రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టరు గారికి ఒక సంవత్సరము వార్షిక ఇంక్రిమెంటును శాశ్వత పద్దతిపై నిలుపుదల చేయుచూ ది.22-09-2009న ఉత్తర్వులు జారీ చేయడమైనది.

శ్రీ ఎన్.వెంకట రమణ, శానటరీ ఇన్‌స్పెక్టరు గారు తన అర్జీ నందు తనకు విధించిన శిక్ష వలన ఏడాదిపాటు ఆర్థికముగా శాశ్వతముగా ఇంక్రిమెంటు లాభములు కోల్పోవుదునని తెలుపుతూ సదరు శిక్షను రద్దు పరచవలసినదిగా కౌన్సిలు వారిని కోరినారు.

కావున శ్రీ ఎన్.వెంకట రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టరు గారిపై విధించిన ఒక ఇంక్రిమెంట్ శాశ్వత పద్దతిపై నిలుపుదల చేయుచూ యిచ్చిన ఉత్తర్వులపై తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.సి1-167750/2009)

11/254- విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 17 సూపరింటెండెంట్ పోస్టులు కలవు. రాబోవు ఆగష్టు-2010 నాటికి ఈ దిగువ తెలిపిన సూపరింటెండెంట్‌లు సర్వీసు నుండి పదవీ విరమణ చేయవలసియున్నది.

| వరుస నెం. | ఉద్యోగి పేరు సర్వశ్రీ | పదవీ విరమణచేయు తేది |
|---|---|---|
| 1 | ఎ.వెంకటేశ్వరరావు | 31-05-2010 |
| 2 | డి.నరసింహారావు | 31-08-2010 |
| 3 | వి.నాగమణి | 31-08-2010 |

కావున భవిష్యత్తులో రాబోవు ఖాళీలను భర్తీ చేయుటకు, మరియు సూపరింటెండెంట్ పోస్టులు అప్‌గ్రేడ్ చేయుటకు ప్రపోజల్స్ పెండింగులో వున్నందున మరియు సూపరింటెండెంట్ పోస్టులను భర్తీ చేయుటకు ఫీడర్ కేటగిరి అయిన సీనియర్ అసిస్టెంట్‌ల నుండి భర్తీ చేయవలసివున్నది.

కావున యీ దిగువ పేర్కొనబడిన సీనియర్ మోస్టు సీనియర్ అసిస్టెంట్లు 16 మందిని ప్యానలు నందు వుంచుచూ, సదరు ప్యానలును ఆమోదించుటకు కార్పోరేషన్ వారిని కోరుచున్న

ఆఫీసు సూచన చదవడమైనది.

సీనియర్ అసిస్టెంట్ల జాబితా:-

| వరుస నెం. | ఉద్యోగి పేరు సర్వశ్రీ | రిమార్కులు |
|---|---|---|
| 1 | పి.శేషగిరిరావు | (సదరు సీనియర్ అసిస్టెంటుపై ఎ.సి.బి. కేసు పెండింగులో వున్నందున సదరు సీనియారిటీని పరిగణనలోనికి తీసుకొనబడలేదు) |
| 2 | బి.సాంబశివరావు | |
| 3 | యన్.వి.యస్.ప్రసాద్ | |
| 4 | యం.రాజ్‌కుమార్ | |
| 5 | పి.రామతీర్థ | |
| 6 | పి.సంపత్ కుమార్ | |
| 7 | బి.రాజ్‌కుమార్ | |
| 8 | బి.యస్.ప్రకాశరావు | |
| 9 | పి.కళ్యాణి | |
| 10 | జె.నాగేంద్రరావు | |
| 11 | సి.వెంకటేశ్వరరావు | |
| 12 | డి.వెంకటేశ్వరరావు | |
| 13 | బి.శ్రీనివాసరావు | |
| 14 | కె.పి.కె. సంధ్య | |
| 15 | యన్.ఆశీర్వాదం | |
| 16 | ఆర్.వి.మురళీధర్ | |

(Rc.C1-38970 / 93)

12/255- ది.21-11-2009 గల ప్రెసిడెంటు, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వారి రిప్రజంటేషన్‌ను చదవడమైనది. సదరు రిప్రజంటేషన్ నందు విజయవాడ మునిసిపాలిటి నగరపాలక సంస్థగా 1981లో అప్ గ్రేడ్ కాబడియున్నదని, అప్పటి జనాభా మరియు స్థితిగతులను పరిగణలోనికి తీసుకొని 1984వ సంవత్సరములో మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యొక్క స్టాఫ్ ప్యాట్రన్‌ను ఈ క్రింది విధముగా రూపొందించియున్నారని,

1. అసిస్టెంటు కమీషనరు .. 3
2. మేనేజరు/అక్కౌంటెంట్లు .. 3
3. సూపరింటెండెంట్లు .. 17
4. సీనియర్ అసిస్టెంట్లు .. 42
5. జూనియర్ అసిస్టెంట్లు/టైపిస్టులు/స్టెనోలు .. 120

అప్పటి నుండి అదే స్టాఫ్‌తో పరిపాలన సాగించడం జరుగుచున్నదనియూ, కాని, అప్పటి విజయవాడ జనాభా కేవలం 5 లక్షలు మాత్రమే వుండి, కేవలం 80,000 టాక్స్ అసెస్మెంటులు కలిగి వున్నవని కానీ నేడు సదరు జనాభా 10 లక్షలకు పైగా పెరిగి, మరియు దాదాపుగా 1,70,000 టాక్స్ అసెస్మెంట్లతో అభివృద్ధి చెందటమే కాక వివిధ రకాల విధులు

కార్యక్రమాల విస్తరణ కూడా జరిగి క్రొత్తగా 10 విభాగములను కూడా ఏర్పాటు చేయడమైనదని తెలియచేస్తూ సదరు పెరిగిన పని భారానికి అనుగుణముగా సిబ్బందిని పెంచటం జరగలేదని అంతేకాక యితర విభాగాలలో సాంకేతిక సిబ్బంది పెరిగినప్పటికి మినిస్టీరియల్ సిబ్బంది సంఖ్య పెరగలేదని తెలియచేస్తూ, ప్రస్తుతము పెరిగిన పని భారాన్ని మరియు యితర విభాగాలు మరియు పెరిగిన సాంకేతిక సిబ్బంది సంఖ్యను పరిగణిస్తూ, అనగా, ఇదివరలో కేవలం 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మరియు 10 మంది అసిస్టెంటు ఇంజనీర్లతో వున్న ఇంజనీరింగు విభాగములో ప్రస్తుతము 1 చీఫ్ ఇంజనీరు, 2 సూపరింటెండింగ్ ఇంజనీర్లు, 8 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 20 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మరియు షుమారుగా 50 మంది అసిస్టెంటు ఇంజనీర్లు పనిచేయుచున్నారని, కాని అదే దామాషాలో మినిస్టీరియల్ పెంపుదల జరిగియుండలేదని పేర్కొనుచూ, గత 25 సంవత్సరముల నుండి ఏ విధమైన సిబ్బంది పెంపులో మార్పులు లేకపోవుట వలన 20 నుండి 25 సంవత్సరములుగా ఒకే కేడర్‌లో ఏవిధమైన ప్రమోషన్స్ పొందక సిబ్బంది పనిచేయడము జరుగుచున్నదని, సదరు సిబ్బందికి 16 సంవత్సరములు మరియు 24 సంవత్సరముల స్పెషల్ ఆటోమేటిక్ ప్రమోషన్ ఇంక్రిమెంటులు కూడా పొంది అదే కేడర్‌లో పనిచేయడము జరుగుచున్నదనియూ తెలియచేస్తూ, మినిస్టీరియల్ సిబ్బందిలో ప్రస్తుతము వున్న జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండెంట్లలో వున్న నిష్పత్తిని శాస్త్రీయంగా మదింపు చేయవలసినదిగా కోరుచూ సదరు సిబ్బంది నిష్పత్తిని ప్రతి ఒక్క సూపరింటెండెంట్‌కు యిద్దరు సీనియర్ అసిస్టెంట్లు మరియు నలుగురు జూనియర్ అసిస్టెంట్లు / టైపిస్టులు, అనగా 1:2:4 నిష్పత్తి ఉండే విధముగా ప్రస్తుతము అధిక సంఖ్యలో వున్న జూనియర్ అసిస్టెంట్లు నుండి కొన్ని పోస్టులను సీనియర్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయుటకు కొన్ని సీనియర్ అసిస్టెంట్ల పోస్టులను సూపరింటెండెంట్లుగా అప్‌గ్రేడ్ చేయుటకు కోరుచూ సదరు పోస్టులను 50 మంది సీనియర్ అసిస్టెంట్లగాను, 25 మంది సూపరింటెండెంట్లుగాను పున:వ్యవస్థీకరించవలసినదిగా కోరియున్నారు.

సదరు మినిస్టీరియల్ అసోసియేషన్ వారి రిప్రజంటేషన్ పరిశీలించిన మీదట సదరు అసోసియేషన్ వారు కోరిన అప్‌గ్రేడేషన్ ప్రతిపాదనలను సమంజసమైనవిగా భావిస్తూ అనగా నగరపాలక సంస్థగా ఏర్పడినప్పటి నుండి చివరి సారిగా 1984లో మాత్రమే క్రొత్తగా పోస్టులు మంజూరు పొందబడి నేటి వరకు అదే సిబ్బందితో కొనసాగించుట జరిగినదని అదే విధముగా నగరపాలక సంస్థలో క్రొత్తగా ఈ క్రింది విభాగాలను కూడా ఏర్పాటు చేసినందున మరియు JNNURM పథకము క్రింద అనేక అభివృద్ధి కార్యక్రమములు భారీ ఎత్తున చేపట్టియున్నందున, సిబ్బంది కొరత తీవ్రముగా ఉన్నందున సదరు అసోసియేషన్ వారి కోరిక ప్రకారము ప్రస్తుతము ఉన్న 120 మంది జూనియర్ అసిస్టెంట్లు / టైపిస్టులు, 42 మంది సీనియర్ అసిస్టెంట్లు మరియు 17 మంది సూపరింటెండెంట్లుగా వున్న ప్యాట్రన్‌ను కొన్ని పోస్టుల అప్‌గ్రేడేషన్ ద్వారా 104 మంది జూనియర్ అసిస్టెంట్లు / టైపిస్టులు, 50 మంది సీనియర్ అసిస్టెంట్లు మరియు 25 మంది సూపరింటెండెంట్లుగా వున్న ప్యాట్రన్‌ను అమలు చేయుటకు ప్రతిపాదిస్తూ,

క్రొత్తగా ఏర్పాటు చేయబడిన విభాగాలు:-

1. పబ్లిక్ రిలేషన్స్ సెక్షను,
2. అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సెక్షను,
3. సమాచార హక్కు చట్టం సెక్షను,
4. హార్టికల్చర్ సెక్షన్,
5. వెహికల్ డిపో,
6. లీగల్ సెల్,

7. సిటిజన్ చార్టర్,
8. ఫైర్ ప్రివెన్షన్ సెల్,
9. స్పోర్ట్సు సెల్,
10. మరియు 3 సర్కిల్ ఆఫీసులు.

యిప్పటికే అనేక మంది ఉద్యోగులు 16 సంవత్సరములు మరియు 24 సంవత్సరములకు యివ్వబడే ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీము క్రింద ప్రమోషన్ స్కేలు లబ్ధి పొందియున్నందున ఈ అప్‌గ్రేడేషన్ ప్రక్రియవలన వచ్చే ప్రమోషన్ల కారణముగా నగరపాలక సంస్థకు ఆర్థిక భారము పెద్దగా ఉండదని కనుక పై పేర్కొనిన విషయాల దృష్ట్యా ఈ ప్రతిపాదించిన అప్‌గ్రేడేషన్‌ను ఆమోదించవలసినదిగాను మరియు సదరు ప్రతిపాదనకు ప్రభుత్వము వారి ఆమోదమునకు లోబడి అమలు చేయుటకు సూచించుచున్న ఆఫీసు వారి ప్రతిపాదన చదవడమైనది. (ఆర్.సి.సి1-162610/2009)

13/256- శ్రీమతి మల్లికా బేగం, 40వ డివిజను కార్పోరేటరు గారు 40వ డివిజను నందలి కాళేశ్వర రావు మార్కెట్టు కొత్తగా భవనము నిర్మించిన తరువాత షాపులు 2002 నవంబరు, 19న ఎలాట్‌మెంటు చేసియున్నారు. వ్యాపారస్థులకు కాంప్లెక్సు నందలి సౌకర్యాలు కల్పించడానికి గతములో వారితో చర్చలు, సంప్రదింపులు జరిగిన అనంతరం, వ్యాపారస్థులందరూ 2003వ సంవత్సరము డిసెంబరు 7న వ్యాపారము మొదలుపెట్టుట జరిగినది. కావున వారి షాపుల యొక్క లీజు రెన్యువల్ పిరియడ్‌ను 2005వ సంవత్సరము డిసెంబరు 7 నుండి కాకుండా 2006వ సంవత్సరము డిసెంబరు 7గా నిర్ణయించి రెన్యువల్‌చేసి అద్దె పెంచవలసినదిగా ప్రతిపాదించారు.

అందుపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.969, తేది: 29-3-06 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

న్యూ కె.జి. మార్కెట్టు నిర్మించిన తదుపరి లీజుదారులకు కేటాయించబడిన షాపుల లీజు రెన్యువల్, వారికి కేటాయించిన తేది నుండి మూడు సంవత్సరములకు పెంపుదల చేయబడినది. 2002 నవంబరులో ఎలాట్‌మెంట్ చేసిన షాపుల వారికి 2005వ సంవత్సరము నవంబరు నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజు పెంపుదలచేసి, ది.24-12-05వ తేదీన ఉత్తర్వులు జారీ చేయడమైనది.

తదుపరి సదరు షాపుల లీజు పెంపుదల 2008 సంవత్సరము నుండి 2011వ సంవత్సరము వరకు, ప్రభుత్వము వారి మెమో నెం.19342/K2/2008-1, తేది: 2-12-08 ననుసరించి కూరగాయల వ్యాపారము చేయుచున్నవారిని మినహాయించి యితర వ్యాపారములు చేయుచున్న 100 మందికి పెంపుదల చేయడమైనది.

40వ డివిజను కార్పోరేటరు గారు ప్రతిపాదించినట్లుగా న్యూ కె.జి. మార్కెట్టు షాపుల రెన్యూవల్ 2006వ సంవత్సరము నుండి చేయబడివుండలేదు. సదరు కౌన్సిల్ తీర్మానము నెం.969, తేది: 29-3-06 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరగా, అప్పటికే ది.24-12-05న గల ఉత్తర్వులు ద్వారా 2005వ సంవత్సరము నందు నవంబరు మరియు డిసెంబరు నెలలో వివిధ తేదీల యందు షాపుల లీజు రెన్యువల్ చేయుట జరిగియున్నది. కనుక 2006 నుండి రెన్యువల్ చేయుట అను విషయములో తదుపరి చర్యకు అవకాశము లేనందున మరియు లీజుదారులు పెంచిన అద్దెలు చెల్లించియున్నందున కౌన్సిల్ రిమార్కులుపై తదుపరి చర్యలు ఏమియునూ లేవు. కావున సదరు సమాచారమును కౌన్సిల్ వారికి తెలియపరుచూ, వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.A15-50842/2005).

14/257- మహా నటి సావిత్రి కళాపీటం, విజయవాడ వారు ది10-02-2009 గల దరఖాస్తుతో మహానటి సావిత్రి గారి విగ్రహాన్ని ఇతర కళాకారుల విగ్రహాల ప్రక్కన తమ సంస్థ నిధులతో తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రతిష్టించుటకు విగ్రహ ప్రతిష్ట కమిటీగా ఏర్పడినట్లు, తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో విగ్రహం ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం109, ది.29-6-95లో శ్రీ గుడిపాటి వెంకటాచలం గారి విగ్రహాన్ని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం లోపలి భాగములో ఏర్పాటుకు అనుమతిస్తూ, రాబోయే కాలంలో దివంగతులైన ప్రముఖ కళాకారులు, సాంస్కృతిక సాహిత్య వేత్తలు, తత్వశాస్త్రవేత్తలు, చారిత్రక పురుషుల విగ్రహాలను ఏర్పాటు చేయుటకు ఆయా సంస్థల, వ్యక్తుల నుండి ప్రతిపాదనలు వచ్చిన యెడల కౌన్సిల్ పరిశీలించిన పిమ్మట పైన పేర్కొన్న స్థలంలో ఏర్పాటుకు తీర్మానించివున్నారు.

సదరు తీర్మానం ప్రకారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం ఆవరణలో విగ్రహాలు ఏర్పాటు చేయబడినవి. మహానటి సావిత్రి కళాపీటం వారు కోరిన విధంగా శ్రీమతి సావిత్రి గారి విగ్రహాన్ని స్కెచ్‌లో చూపిన విధంగా శ్రీ జంధ్యాల విగ్రహం ప్రక్కన ఏర్పాటు చేయవచ్చును. కావున మహానటి సావిత్రి కళాపీటం వారు కోరిన విధంగా తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ జంధ్యాల విగ్రహం ప్రక్కన స్కెచ్‌లో చూపిన విధంగా వారి స్వంత ఖర్చులపై మరియు గతంలో విగ్రహాల ఏర్పాటుకు అనుమతించిన నియమ నిబంధనలకు లోబడి అనుమతి మంజూరు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.నెం.జి7-119754/2009)

15/258- కార్యదర్శి, S.V.రంగారావు విగ్రహ ప్రతిష్ట కమిటీ వారు ది12-03-2009న గల దరఖాస్తులో ప్రఖ్యాత రంగస్థల సినీ నటులు "విశ్వ విఖ్యాత నట సార్వభౌమ శ్రీ S.V. రంగారావు" గారు అలనాటి పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో ప్రతినాయకునిగా, క్యారెక్టర్ నటునిగా అసమాన ప్రతిభ కనబరచిన మహానటులు ది.18-07-1974న పరమపదించినట్లు, కృష్ణా జిల్లాకు చెందిన ఆయన కాంశ్య విగ్రహాన్ని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కాళాక్షేత్రంలో ప్రతిష్టించుటకు విగ్రహ ప్రతిష్ట కమిటీగా ఏర్పడినట్లు, తమ్మలపల్లి వారి క్షేత్రయ్య కాళాక్షేత్రంలో విగ్రహం ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం109, ది.29-06-1995లో శ్రీ గుడిపాటి వెంకటాచలం గారి విగ్రహాన్ని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కాళాక్షేత్రం లోపలి భాగములో ఏర్పాటుకు అనుమతిస్తూ, రాబోయే కాలంలో దివంగతులైన ప్రముఖ కళాకారులు, సాంస్కృతిక సాహిత్య వేత్తలు, తత్వశాస్త్రవేత్తలు, చారిత్రక పురుషుల విగ్రహాలను ఏర్పాటు చేయుటకు ఆయా సంస్థల, వ్యక్తుల నుండి ప్రతిపాదనలు వచ్చిన యెడల కౌన్సిల్ పరిశీలించిన పిమ్మట పైన పేర్కొన్న స్థలంలో ఏర్పాటుకు తీర్మానించివున్నారు.

సదరు తీర్మానం ప్రకారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కాళాక్షేత్రం ఆవరణలో విగ్రహాలు ఏర్పాటు చేయబడినవి. శ్రీ S.V.రంగారావు విగ్రహ ప్రతిష్ట కమిటీ వారు కోరిన విధంగా S.V.రంగారావు గారి విగ్రహాన్ని శ్రీ గుడిపాటి వెంకటాచలం విగ్రహం మరియు శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరి విగ్రహాల మధ్య స్కెచ్‌లో చూపిన విధంగా ఏర్పాటు చేయవచ్చును.

కావున కార్యదర్శి, శ్రీ S.V. రంగారావు విగ్రహ ప్రతిష్ట కమిటీ వారు కోరిన విధంగా తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కాళాక్షేత్రంలో శ్రీ గుడిపాటి వెంకటాచలం విగ్రహం మరియు శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరి విగ్రహాల మధ్య స్కెచ్‌లో చూపిన విధంగా వారి స్వంత

ఖర్చులపై మరియు గతంలో విగ్రహాల ఏర్పాటుకు అనుమతించిన నియమ నిబంధనలకు లోబడి అనుమతి మంజూరు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.No.G7-117859/2009)

16/259- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం.36, తేది: 6-2-2009 నందు రూరల్ మరియు అర్బన్ ప్రాంతములందు గల స్వయం సహాయక సంఘములందు గల మహిళా సభ్యుల ఆర్థిక సామాజిక స్థితిగతులను మెరుగుపర్చుటకు ఇందిరా క్రాంతి పథం కార్యక్రమము ద్వారా అభయహస్తం పెన్షన్ మరియు ఇన్సూరెన్సు పథకం ప్రవేశపెట్టబడినది.

ఈ పథకం యొక్క అర్హతలు:-

1) గుర్తించబడిన స్వయం సహాయక సంఘములలోని సభ్యులకు 18 సం.ల నుండి 60 సం.ల లోపు వయస్సు కల్గియుండాలి. మొదటి అవకాశముగా ప్రస్తుతం 18 సములు పైబడిన అందరికీ అవకాశం కల్పించబడినది. 60 సంములు నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయబడుతుంది.
2) సంఘములోని సభ్యులు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉంటేనే అర్హులు.
3) సభ్యురాలు కనీసము ఒక సంవత్సరముపాటు సంఘములో చురుకుగా సభ్యురాలై ఉండాలి (డి.01-12-2008 నాటికి ఒక సంవత్సరముపాటు సంఘములో ఉండి 80% పొదుపు మరియు 80% హాజరు ఉండాలి).

   సభ్యురాలు పై అర్హతలను స్వయం సహాయక సంఘము మరియు స్లమ్ సమాఖ్య ధృవీకరించాలి.

నిబంధనలు:-

1) ఈ పథకములో సభ్యత్వము పూర్తిగా స్వచ్ఛందము.
2) ఈ పథకములో చేరిన సభ్యురాలు కనీసం రోజుకు ఒక రూపాయి వాటాధనంగా చెల్లించాలి. దానికి ప్రభుత్వం రోజుకు ఒక రూపాయి మాత్రం జమ చేస్తుంది.
3) ఈ పథకములో చేరిన మొదటి సంవత్సరములో సంవత్సర వాటా ధనం మొత్తముగా బ్యాంకు పింఛన్ ఖాతాలో జమ చేయాలి.
4) రెండు సంవత్సరాలు వరుసగా వాటా ధనం చెల్లించినట్లయితే, సభ్యత్వము రద్దు చేయబడి అప్పటి వరకు సభ్యురాలి ఖాతాలో జమ అయిన సభ్యురాలి వాటా ధనం మరియు వడ్డీ మాత్రమే సభ్యురాలికి తిరిగి చెల్లించటము జరుగుతుంది.
5) సభ్యులు జమ చేసిన వాటా ధనము మరియు ప్రభుత్వము జమ చేసిన వాటా ధనము యల్.ఐ.సి. లాంటి ప్రభుత్వ రంగ ఫండ్ మేనేజర్‌ల వద్ద సురక్షత పెట్టుబడులుగా ఉంచి దానిపైన వచ్చు వడ్డీని బట్టి సభ్యురాలికి రూ.500/-ల నుండి ఆపైన ఫించన్ చెల్లింపు ఉంటుంది.
6) 51 సంవత్సరాల పైబడి 60 సంవత్సరాలలోపు సభ్యులు పథకములో చేరినట్లయితే 60 సంవత్సరాలు దాటిన తరువాత పింఛన్ తీసుకోవాలంటే కనీసము 10 సంవత్సరాల వాటా ధనము రూ.3650/-లు చెల్లించాలి. 50 సంవత్సరముల పైబడిన వారు తాము చెల్లించవలసిన వాటా ధనము తగు వాయిదాలలో చెల్లించాలి. తరువాతనే పింఛన్ పొందటానికి అర్హులు. ఉదా:- 55 సం.రాల తర్వాత చేరినట్లయితే (3650 / 5 = 730) ప్రతి సంవత్సరం తప్పనిసరిగా రూ.730/-లు చెల్లించాలి.

7) ప్రస్తుతము మాత్రము 18 సంవత్సరముల పైబడిన అందరికీ 2009వ సంవత్సరము నందు 18 సం.ల పైబడి 60 సం.ల లోపు అందిరికీ నమోదు చేసుకొనే అవకాశం కల్పించబడినది. వచ్చే సంవత్సరము నుండి కేవలం 18 - 40 సంవత్సరముల వరకే పరిమితం. తరువాత సంవత్సరము నుండి కేవలం 18 నుంచి 40 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న సభ్యులకు మాత్రమే అర్హత ఉంటుంది.

8) ప్రతి సంవత్సరము ఫిబ్రవరి మరియు మార్చి నెలలో మాత్రమే కొత్త సభ్యులను నమోదు చేసుకొనడం జరుగుతుంది.

<u>ప్రయోజనాలు</u>:

1. సభ్యురాలికి 60 సంవత్సరాలు నిండిన తరువాత ప్రతి నెలా పింఛన్ చెల్లించబడుతుంది.
2. సభ్యురాలు పథకములో చేరిన వయస్సునుబట్టి మరియు జమ చేసిన వాటాధనమునుబట్టి ప్రతినెలా కనీసము రూ.500/-లు నుంచి రూ.2200/-ల వరకు పింఛన్ పొందే అవకాశము ఉంటుంది.
3. 18 సం.లు నుంచి 59 సంవత్సరముల వయస్సు కల సభ్యురాలు చనిపోయినట్లయితే (ఫించన్ తీసుకోక ముందు) - సభ్యురాలి చెల్లించిన వాటాధనము, ప్రభుత్వము జమ చేసిన వాటాధనము మరియు దాన్పైన వచ్చిన వడ్డీ కలిపి నామినీకి చెల్లించబడును. దీనితోపాటుగా

- ➢ సహజ మరణము అయితే భీమా ప్రయోజము రూ.30,000/-లు
- ➢ ప్రమాద మరణము ఆయితే భీమా ప్రయోజనము రూ.75,000/-లు
- ➢ ప్రమాదము వలన శాశ్వత పూర్తి అంగవైకల్యం సంభవిస్తే రూ.75,000/-లు
- ➢ ప్రమాదము వలన శాశ్వత పాక్షిక అంగవైకల్యం సంభవిస్తే రూ.37,500/-లు

4. 60 సంవత్సరములు దాటిన సభ్యురాలు ఫించన్ తీసికొనే సమయములో మరణిస్తే, ఆ రోజుకి సభ్యురాలి ఖాతాలో ఉన్న నికర కార్పస్ మొత్తాన్ని నామినీకి చెల్లించడము జరుగుతుంది.
5. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సభ్యుల యొక్క ఇద్దరు పిల్లలకు 9వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ మరియు I.T.I. చదువుచున్నప్పుడు సంవత్సరానికి రూ.1200/-లు ఉపకార వేతనము కుడా జన్‌శ్రీ భీమా యోజన ప్రయోజనాలా ద్వారా చెల్లించబడును.

కనుక డా. వై.యస్.ఆర్. అభయహస్తము అమలు చేయుటకుగానూ జారీ చేయబడిన ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.36, పంచాయితీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ (ఆర్.డి-2) డిపార్టుమెంట్, ది.6-2-2009 రికార్డు చేయు నిమిత్తము వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవటమైనది (ఆర్.సి.యు3-135259/09).

17/260- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.266, ది.27-10-2009 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ 51.810% నుండి 60.288% వరకు పెంచుతూ, అరియర్సు ది.01-07-2009 నుండి ది.31-10-2009 వరకు నవంబరు-2009 పింఛనుతో పాటు డిసెంబరు నెలలో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.266, ది.27-10-2009 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లకు వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి11-16603/2006)

18/261- శ్రీ జి.కోటేశ్వరరావు, 28వ వార్డు మెంబరు గారు తమ ప్రతిపాదనలో విద్యాధరపురం రామరాజ్యనగర్, సితార సెంటర్‌లో హైమాస్ట్ లైట్లు గల డివైడర్‌లో కార్మిక నాయకులు మరియు మాజీ శాసన సభ్యులు కీ.శే.ఉప్పలపాటి రామచంద్రరాజు గారి పూర్తి సైజు కాంశ్య విగ్రహము ఏర్పాటుకు మరియు సదరు సెంటర్‌కు ఉప్పలపాటి రామచంద్రరాజు సర్కిల్‌గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించివున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.168, ది.21.06.2008లో ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించివున్నారు.

ఇందుపై తెలియచేయునది విద్యాధరపురం సితార సెంటర్‌లోని డివైడర్‌లో స్కెచ్‌లో చూపిన విధంగా కీ.శే.ఉప్పలపాటి రామచంద్రరాజు, మాజీ శాసన సభ్యులు కాంశ్య విగ్రహం జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదంనకు లోబడి ఏర్పాటు చేయుటకు అనుమతించుటకు కార్పోరేషన్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.నెం.జి7-30832/2008)

19/262- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకుగాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7,300 కోట్లకు తయారుచేయబడి కౌన్సిలు వారి ఆమోదము పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి రుణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగరపాలక సంస్థ భరించవలసియున్నది.

ఈ పథకములో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థలో 19 ప్రాజెక్టులు అభివృద్ధి చేయుటకుగాను రూ.1418.95 కోట్లు మంజూరు చేసినారు. JNNURM పథకము క్రింద విజయవాడ నగరపాలక సంస్థలో eGovernance Project అభివృద్ధి చేయుటకు D.P.R.ను తయారుచేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదము కొరకు పంపుట జరిగినది. కేంద్ర ప్రభుత్వం విజయవాడ నగరపాలక సంస్థలో eGovernance Project అభివృద్ధికిగాను రూ.402.76 లక్షలకు ఆమోదము తెలిపినారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వము పై నిధుల వినియోగమునకు జి.ఓ.ఆర్.టి.నెం.919, ది.02-07-2009 ద్వారా పరిపాలన ఆమోదము తెలిపియున్నారు. కావున ఈ విషయమును రికార్డుచేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.వాయిస్-664/2002)

<u>శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-</u>

20/263- నగరపాలక సంస్థ పరిధిలో మూడు సర్కిల్స్‌కు ఒక్కొక్క సర్కిల్‌కు రెండు చొప్పున నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

21/264- విజయవాడ నగరములో ప్రతినెలా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు మరియు చేనేత కార్మికులకు ఇచ్చే పింఛన్ల యొక్క ఎక్విటెన్స్ ఒక క్రమపద్ధతిలో వచ్చుటకు కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచూ పెన్షనుదారులకు సరళమైన పద్ధతిలో (EASY METHOD) వీలైనంత త్వరగా వారి పెన్షన్ మొత్తమును వారికి ఇప్పించి పెన్షనుదారులకు ఇబ్బంది లేకుండా చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

22/265- అజిత్‌సింగ్ నగర్, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్, యల్.బి.యస్., నగర్ ప్రాంతములో దోమలు విపరీతముగా పెరిగి ప్రజలకు తీవ్ర అనారోగ్యానికి గురిచేయుచున్నది. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ఎక్కువగా వున్నవి. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొనగలరు. మరియు వారానికి ఒకసారి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమము నిర్వహించాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

23/266- నగరములో విజృంభిస్తున్న చికెన్ గున్యా, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధులను అరికట్టేందుకు తక్షణం తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

24/267- ఎస్.సి., ఎస్.టి., బి.సి.,ల నుండి తీసుకొన్న దరఖాస్తులకు అర్హులైన వారందరికీ రుణాలు అందేటట్లు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

25/268- నగరంలో వీధుల పేర్లు, డోరు నెంబర్లతో సహా సూచించే బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

26/269-దీపం పథకం ద్వారా వచ్చు గ్యాస్ కనెక్షన్స్ సకాలంలో అందేలా తగు చర్యలు తీసుకొనాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

27/270- జిమ్‌లు, పార్కుల నిర్వహణను మెరుగుపర్చేందుకు మరియు నగరపాలక సంస్థ వారే వీటి నిర్వహణను చేపట్టేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

28/271- నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల ప్రయివేటీకరణను నిలిపివేయాల్సిందిగానూ, ఆ దిశలో చేపడుతున్న చర్యలను ఉపసంహరించుకోవాల్సిందిగాను కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

29/272- 14వ డివిజన్‌లో గృహముల డోరు నెంబర్లు, వరస క్రమములోనందున అనేక రకములైన ఇబ్బందులు ఎదురవుతున్నందున డివిజన్‌లోని ప్రతి వీధి నందు కొత్తగా డోరు నెంబర్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

30/273- మొన్న కృష్ణా నదికి సంభవించిన వరదల కారణంగా డివిజన్‌లోని బిటి.రోడ్లు వరద నీటికి నాని పూర్తిగా పాడైపోయినందున మరియు బి.టి.రోడ్లు వేసి కూడ చాలా కాలం అయినందున డివిజన్‌లో పాడైపోయిన బి.టి.రోడ్ల స్థానములో సి.సి.రోడ్లు వేయగలరు.

శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

31/274- ఏలూరు రోడ్ మాచవరం డౌన్‌లో ఉన్న శ్మశాన వాటికను అభివృద్ధిచేసి విద్యుత్ దహన యంత్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగాను, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హిందూ, ముస్లిం, క్రిష్టియన్ వర్గాలకు ఉపయోగపడే విధంగా ఆధునిక పద్ధతుల్లో స్మశానవాటికలు విజయవాడ నగరం శివారు ప్రాంతాలలో ఏర్పాటు చేయవలసినదిగాను కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

32/275- మన విజయవాడ నగరపాలక సంస్థకు అన్ని నగరపాలక సంస్థల కంటే అధికముగా వెచ్చించి మంచి గెస్ట్‌హౌస్‌ను నిర్మించినారు. కాని గెస్ట్‌హౌస్‌లో ఎటువంటి సౌకర్యములు లేవు. గతములో గెస్ట్‌హౌస్‌లో ఎ.సి. మిషన్‌లు ఉండేవి. అవికూడ పూర్తిగా తొలగించినారు. కనీసం బాత్‌రూమ్‌కు వెళ్లితే బాత్‌రూమ్‌లు శుభ్రముగా వుంటుట లేదు. గెస్ట్‌హౌస్‌లో అధికారుల క్రింద ఎప్పుడూ 5 రూమ్‌లు ఉంటున్నందున ప్రజా ప్రతినిధులకు ఎటువంటి అవసరము వచ్చిననూ రూములు కేటాయించడంలేదు. అంతేకాకుండా ఓ.డి.ఏ., రూములు 2, మరియు పాత బిల్డింగ్‌లోని 12 రూములు రిపేర్లు చేయించి వినియోగంలోనికి తీసుకొని వచ్చిన యెడల కార్పోరేషన్‌కు ఆదాయము వచ్చును. కావున పై పనులు చేయుటకు ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్,14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

33/276- 14వ డివిజన్‌లోని పాత డంపింగ్ యార్డు స్థలంనందు పూర్వం చెత్తా చెదారం పోయుటవలన ఆ చెత్తవలన దోమలు, ఈగలు ఎక్కువగా ఉండి ఆ పరిసరాల నివాసితులకు తరచూ జ్వరాలు, డయేరియా ప్రభలుతున్నందున సదరు ఏరియాలో వున్న చెత్త మీద మట్టి వేసి గ్రీనరీ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/277- 14వ డివిజనులోని రామలింగేశ్వర నగర్ బందరు కాలువ కట్టకు ఇరు వైపులా ఉన్న గృహముల వారికి మంచినీటి సౌకర్యము కలుగజేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

35/278- 14వ డివిజన్, రామలింగేశ్వర నగర్‌లోని గాంధీ కాలనీ, పి.యం.ఆర్. రోడ్డు, నీలవేణి రోడ్డు, యర్రపోతు వారి రోడ్డు, సాయిరామ్ కట్‌పీసెస్ రోడ్డు చివరల ఉన్న ప్రాంతాలలోని గృహముల వారికి మంచినీటి పైపులు వేసి, సి.సి. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

36/279- నగరపాలక సంస్థకు రావాల్సిన బకాయిపడిన పన్ను బకాయిలను రాబట్టేందుకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

37/280- జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. నిధుల నుండి రావాల్సిన బకాయిలను రాబట్టేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

38/281- పింఛన్ల పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి పింఛన్‌దార్లకు సకాలంలో పింఛన్లు అందేలా తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

39/282- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన బకాయిలు సత్వరం అందేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి సుకమంచి శైలజ, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

40/283- స్థానిక 34వ డివిజన్ కొండ ప్రాంతములో పేద ప్రజలు ఎక్కువగా నివాసముంటున్నారు. ఈ ప్రాంతములో అడ్డ రోడ్డు ఉన్నది. ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందులకు గురియగుచున్నారు. కనీసము అత్యవసర వైద్యము కొరకు వెళ్ళేందుకు కూడా ఇబ్బందులకు గురియగుచున్నారు. అందువలన ఈ అడ్డ రోడ్డులో పోతిన అప్పన వీధి నుండి (పళ్ళ కనకయ్య కళ్యాణ మంటపము), పితాని అప్పలస్వామి వీధి వరకు కొంత భాగము రోడ్డుగా, మరి కొంత భాగము పెద్ద సైడు కాలువ ఉన్నందున ఈ ప్రాంతములో JNNURM నిధుల ద్వారా మినీ ఫ్లై ఓవర్‌ను చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

41/284- కృష్ణలంక 23వ డివిజన్ పరిధిలో నున్న ఫైర్ స్టేషన్ వంతెన ప్రక్కనున్న అంబేద్కర్ పార్కు చివర 'సబ్-వే' మరియు ప్రస్తుత బస్టాప్ వద్ద (ఆర్.టి.సి) 'బస్-బే' నిర్మాణం నిమిత్తం అంచనాలు రూపొందించబడి చాలాకాలం అయింది. త్వరితగతిన నిర్మాణం పూర్తయ్యేలా చర్యలుతీసుకోవలసిందిగాప్రతిపాదించడమైనది.

42/285- కృష్ణలంక 23వ డివిజన్ పరిధిలో వైన్ షాపులు లేదా బార్ అండ్ రెస్టారెంట్‌లకు అనుమతి మంజూరు చేయకుండా (ఎన్.ఓ.సి. ఇవ్వకుండా) తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

43/286- నగరపాలక సంస్థ పరిధిలో నున్న రీడింగ్ రూమ్‌లన్నింటికీ అన్ని దిన పత్రికలు వచ్చేట్లు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

44/287- కృష్ణలంక 23వ డివిజన్‌లో వున్న ఫీడర్ రోడ్డులో (అజిత్‌సింగ్ రోడ్డు) యుజి.డి. పైపు లైన్ నిర్మాణం జరిగిన దరిమిలా ఆ రోడ్డును బి.టి. రోడ్డుగా పునర్మించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుచున్నాను.

45/288- కృష్ణా నది వరదలు సంభవించిన ప్రాంతమైన కృష్ణలంక, రామలింగేశ్వర నగర్, భవానీపురం ప్రాంతాలలో వున్న డ్వాక్వా గ్రూపులకు ప్రభుత్వం ప్రకటించిన అయిదు లక్షల రూపాయల (ఒక్కో గ్రూపుకు) రుణాలను లింకేజి లోన్లతో సంబంధం లేకుండా యిచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు; శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు; శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మరియు శ్రీ బుద్దా జగన్నాధం, 25వ వార్డు మెంబరు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-

46/289- విజయవాడ కార్పోరేషన్ పరిధిలోని భవానీపురం, విద్యాధరపురం ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజలతోపాటు హైదరాబాదు నుండి వస్తున్న ప్రయాణీకుల సంఖ్య రోజువారీ పనుల కోసం నగరం వైపు వస్తున్న ప్రజల సంఖ్య పెరిగిన దృష్ట్యా, ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారి సౌకర్యవంతంగా లేదు. నిత్యం ప్రయాణీకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందిపడే పరిస్థితి నెలకొంది. ఈ నేపధ్యంలో ప్రజా రవాణాను మరింత సులభతరం చేసేందుకు అశోక స్థంభం సమీపంలోని ఇరిగేషన్ మోడల్ గెస్ట్ హౌస్ నుండి జాతీయ రహదారి ప్రక్కగా మరొక రహదారి నిర్మించవలసినదిగా, మోడల్ గెస్ట్ హౌస్ నుండి రోడ్డుకు స్థలం చాలని పక్షంలో వంతెన తరహాలో నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

47/290- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు విడుదల చేసిన G.O.Ms.No.634 పేద మధ్య తరగతి కుటుంబాలకు గృహములు నిర్మించుకొనుటలో ఇబ్బందులు ఎదుర్కొనుచున్నందున సదరు G.O.ను సవరించి 200 చదరపు గజముల లోపువున్న భవనముల అనుమతులను ఎలాంటి నిబంధనలు లేకుండా G+2 పర్మిషన్లు ఇచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి విజయవాడ నగర కౌన్సిల్ ద్వారా తగు సూచనలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

48/291- నగరములో జననీ సురక్ష పథకం సక్రమంగా అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

49/292- నగరంలో గ్రామ సభలు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కొరకు దరఖాస్తు చేసుకొన్న నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ పథకాలు ద్వారా రుణాలు మంజూరు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

50/293- నీటి మీటర్ల ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలను ఉపసంహరించి గత కౌన్సిల్ తీర్మానాన్ని అమలు నిలుపుకోవాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

51/294- కౌన్సిల్ తీర్మానాలు అమలుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

52/295- ఉడా వారు వేసినటువంటి 100 అడుగుల ఇన్నర్ రింగ్ రోడ్డుకు (అంబాపురం డొంక రోడ్డు) డా. Y.S. రాజశేఖర్ రెడ్డి రోడ్డుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

53/296- 14వ డివిజన్‌లోని రామలింగేశ్వర నగర్, పటమటలంకను కలుపుతూ ఉన్నటువంటి రెండు వంతెనల మధ్యన వున్న ఖాళీ స్థలం నందు (పాత వంతెన మరియు శ్రీ నటరాజన్ గుల్జార్ వంతెనకు మధ్యన వున్న స్థలం) డా. Y.S. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం ఏర్పాటు చేయుటకు అనుమతిని మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

54/297- నగరములో నీటి మీటర్ల ఏర్పాటును ఉపసంహరించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

55/298- విజయవాడ నగరంలో జనశ్రీ భీమా యోజనా పథకం క్రింద నమోదు చేయబడిన అర్హులైన లబ్ధిదారుల పిల్లల విద్యాభాసం కొరకు 9వ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ. విద్యార్థులకు వెంటనే స్కాలర్‌షిప్స్ శాంక్షను చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

56/299- విజయవాడ నగరంలోని పేదలు నివసించే ప్రాంతాలలో మరుగుదొడ్లు నిర్మించుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున I.L.C.S., పథకం ద్వారా పేదలు నివసించే ప్రాంతాలలో మరుగుదొడ్లు నిర్మాణం చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

57/300- ఇంటి నిర్మాణం విషయములో జి.ఓ. నెం.678నకు సంబంధించి 300 చ.మీ. వరకు మార్ట్‌గేజ్ అవసరం లేదని, 6 చ.మీ. ఎత్తు మించకూడదని, G+1 మాత్రమే కట్టుటకు అనుమతి యిచ్చుచున్నారు. దీని వలన పేద మధ్య తరగతి ప్రజలు యిబ్బందులు పడుచున్నారు. కనుక G+2 నిర్మాణమునకు అనుమతికి జి.ఓ. సవరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వమునకు తీర్మానముచేసి పంపవలసినదిగా కోరుచున్నాను.

శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

58/301- 58వ డివిజన్ రాధానగర్‌లో ఖాళీ స్థలము ఉంది. దానిలో జూనియర్ కాలేజీ ప్రారంభించాలని కోరుచున్నాను. ఆ ప్రాంతము మొత్తము కాలేజీ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కావున ఆ ప్రాంతములో కాలేజీ ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతున్నాను.

59/302- 58వ డివిజన్ ఉడా కాలనీని కార్పోరేషన్‌లో విలీనంచేసి మంచినీటి పైపు లైన్లు, యూజీడీ సౌకర్యము కల్పించాలని కోరుతున్నాను. త్వరితగతిన సౌకర్యములు కలుగజేయాలని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

60/303- పైపుల రోడ్డు దగ్గర ఉడా సంస్థ తరపున షుమారు 120 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం జరిగినది. కాబట్టి ఆ రోడ్డునకు గౌరవనీయులైన డా. వైయస్. రాజశేఖర్ రెడ్డి గారి పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

61/304- అజిత్‌సింగ్ నగర్ డాబాకొట్ల రోడ్డు నుండి వాంబే కాలనీకి వెళ్ళుటకు పాత ఎక్సెల్ ప్లాంటు, సూయజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు (పాతది) మధ్య నుండి లింక్ రోడ్డు అభివృద్ధిపరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

62/305- నగరంలో ఇమ్యునైజేషన్ కార్యక్రమానికి అవసరమైన టీకాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరడమైనది.

63/306- గతంలో కౌన్సిల్ చేసిన తీర్మానానికి అనుగుణంగా నగరంలో వీధి దీపాల నిర్వహణను నగరపాలక సంస్థయే నిర్వహించాలని ప్రతిపాదించడమైనది.

64/307- విజయవాడ నగర పరిస్థితులకు అనుగుణంగా, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని B.R.T.S. విధానంలో తగు మార్పులు చేపట్టవలసిందిగా ప్రతిపాదించడమైనది.

65/308- 52వ డివిజన్ నుండి 59వ డివిజను వరకు ఉన్న అజిత్‌సింగ్ నగర్ - పాయకాపురం - రాజరాజేశ్వరీపేట తదితర ప్రాంత ప్రజల సౌకర్యార్థం అజిత్‌సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో "నగరపాలక సంస్థ సర్కిల్ ఉప కార్యాలయాన్ని" ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

66/309- నగరంలో పాడైపోయిన రోడ్లు, మెట్లకు పూర్తి మరమ్మత్తులు చెయ్యాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మరియు శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-

67/310- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రాంతంలో 16 డివిజన్లలో షుమారు 4 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలు వివిధ చేతి వృత్తులపై జీవనాధారం కలిగిన ముఠా కూలీలు, ఆటో, రిక్షా కార్మికులు ఎక్కువగా నివసిస్తున్నారు. ఎక్కువ ప్రాంతం పేదలు నివసించే ప్రాంతాలుగా, కొండ ప్రాంత నివాస ప్రజలు, నిరుపేదలు ఎక్కువగా నివసిస్తున్నారు.

వన్ టౌన్‌లో నగరపాలక సంస్థకు చెందిన అతి ముఖ్యమైన షేక్ రాజాసాహెబ్ నగరపాలక సంస్థ హాస్పిటల్‌పై ఆధారపడి ఈ ప్రాంత ప్రజలు వినియోగిస్తున్నారు. కావున షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ హాస్పిటల్‌కు ప్రత్యేక నిధులు, సిబ్బంది నియామకం, తగిన పరికరాలు ఏర్పాటుచేసి వన్ టౌన్ పశ్చిమ నియోజకవర్గ ప్రాంత ప్రజలు పూర్తి వినియోగం కొరకు మినీ జనరల్ హాస్పిటల్‌గా అభివృద్ధి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ బుద్ధా జగన్నాథం, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

68/311- 25వ డివిజన్ నందు గల కరెంట్ స్తంబములపై ఉండు నెంబరులు చెరిగిపోయినవి. స్థానికులు కంప్లైంట్ చేయాలంటే నెంబరు తెలియక ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున అన్ని పోల్స్‌పై కొత్తగా నెంబర్లు వ్రాయించగలరని ప్రతిపాదించుచున్నాను.

69/312- విజయవాడ నగరపాలక సంస్థ నందు రోగ నిర్ధారణకు జరుపు రక్త పరీక్ష, మూత్ర పరీక్షలకు ఉపయోగించు పరికరములు నూతన పద్దతులు అవలంభించవలెను. ఇప్పుడు జరుపుతున్న రక్త పరీక్ష విధానము వలన రోగ నిర్ధారణ సరిగా జరగడంలేదు. కావున నగరపాలక సంస్థ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వ్యయమునకు ఆలోచించకుండా ప్రైవేట్ కేంద్రములలో ఉపయోగించు ఆధునిక పరికరములు సాధ్యమైనంత తొందరగా యం.సి. ఆరోగ్య కేంద్రముల నందు వాడుటకు తగు చర్యలు తీసుకొనగలరని కోరుచూ ప్రతిపాదించడమైనది.

70/313- 25వ డివిజన్ నందు గల కొబ్బరికాయల కొట్టు సెంటర్ నందు Four-arm-Lamps గత రెండు నెలల క్రితం దుర్గగుడి అభివృద్ధి పనుల కొరకు తిరుగు లారీ ఢీకొని పూర్తిగా పడిపోయినది. కావున ఆ ప్రాంత ప్రజల అవసరమై Four-arm లైట్స్ తిరిగి ఏర్పాటు చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

71/314- అర్హులైన వారందరికీ వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు (క్రొత్తగా దరఖాస్తులు చేసుకొన్న వారికి) యిచ్చేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

72/315- 5వ నెంబరు జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ఆరు చోట్ల సిగ్నల్ లైట్లు, బ్రింక్లర్స్ ఏర్పాటును కోరుతూ తీర్మానించినా, అమలుకు నోచుకోనందున తక్షణం వాటి ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

73/316- నగరపాలక సంస్థ ప్రాథమిక వైద్యశాలలు, ప్రసూతి ఆసుపత్రులు, ఆర్.సి.హెచ్. సెంటర్లలో పని చేస్తున్న సిబ్బంది వేతనాలను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంపుదల చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

74/317- జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. పథకములో భాగంగా పేదల కొరకు నిర్మించిన జి+3 గృహాలకు హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టం (1955) సెక్షన్ 202ఎ ప్రకారం ఆస్థి పన్ను ఆరు నెలలకు రెండు రూపాయాలు మాత్రమే విధించవలసిందిగా ప్రతిపాదించడమైనది.

75/318- జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. పథకములో భాగంగా పేదల కొరకు నిర్మించిన జి+3 గృహాలకు నీటి మీటర్లు లేకుండా ఉచితంగా మంచినీరు సరఫరా చేయవలసిందిగా ప్రతిపాదించడమైనది.

76/319- బిల్డింగ్ పీనలైజేషన్ స్కీము (బి.పి.యస్) అమలులో జరుగుతున్న లోపాలను నివారించి భవన యజమానులకు జాప్యం లేకుండా సవరించిన ప్లానులు మంజూరు చేయవలసిందిగాను మరియు రుసుం వెంటనే చెల్లించలేని వారికి తగినంత సమయం ఇవ్వవలసిందిగాను కోరడమైనది.

శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

77/320- 5వ డివిజన్‌లోని మాచవరం డౌను నుండి మధురానగర్ పాత వంతెన ప్రక్కన బి.ఆర్.టి.ఎస్. పథకంలో భాగంగా నిర్మిస్తున్న వంతెన (ఏడవల రేవు వరకు) ఎక్స్‌టెన్షన్ రోడ్డు నిర్మాణంలో శ్రీ జి.డి. నాయుడు అప్పర్ ప్రైమరీ పాఠశాల (ఎయిడెడ్) ను బిల్డింగ్‌తో సహా కూల్చివేయటం జరుగుచున్నది. ఈ విధంగా కూల్చివేయటం వలన ఆ పాఠశాలలో విద్యనభ్యసించుచున్న బాల బాలికలు 184 మంది మరియు 4 గురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు (ఇరువురు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, 1 గ్రేడ్-2 తెలుగు పండిట్ 1 గ్రేడ్-2 హిందీ పండిట్) మరియు ఒక ఆయా ఉపాధిని కోల్పోవలసి వస్తుంది.

కావున ఈ పిల్లలను సమీపములోని మధురానగర్ మరియు మాచవరం నందలి టి.ఎం.ఆర్.సి. మున్సిపల్ కార్పోరేషన్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విలీనం చేసుకొనుటకు, ఉపాధ్యాయులను వారి ఎయిడెడ్ పోస్టులతో సహా మన నగరపాలక సంస్థ పాఠశాలల్లో విలీనం చేసుకొనుటకు, 10 సంవత్సరములుగా పనిచేయుచున్న ఆయాను కంటిన్‌జెన్సీ పోస్టు నందు విలీనం చేసుకొనుటకు తీర్మానమును ప్రతిపాదించుచున్నాను. దీనిని ఆమోదిస్తూ తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాను,

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

శ్రీమతి నల్లూరు ఉషారాణి, 8వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

78/321- 2వ డివిజన్ కరెన్సీ నగర్‌లో పంట కాలువ డ్రైన్ చాలా పెద్దదిగా ఉన్నది. విజయవాడలో అంత పెద్ద డ్రైన్ ఎక్కడా లేదు. అది 20 అడుగుల వెడల్పు, లోతు 6 అడుగులు వున్నది. కావున ఆ ప్రాంతములోని ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుచున్నారు. అందులో గేదెలు, చిన్న పిల్లలు పడి ప్రమాదమునకు గురియగుచున్నారు. కావున డ్రైన్ మొత్తము స్లాబ్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

79/322- నగరపాలక సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల నుండి న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా రావలసిన గ్రాంట్స్, నిధుల సాధనకు మరియు J.N.N.U.R.M. నిధుల సాధనకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాను.

80/323- నగరంలో వీధి దీపాల నిర్వహణను ప్రైవేటు సంస్థ ద్వారా కాకుండా, నగరపాలక సంస్థ ద్వారా నిర్వహించాలని ప్రతిపాదించడమైనది.

81/324- నగరంలో వర్మీ కంపోస్టు ప్లాంటుల నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు చర్యలు తీసికొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

82/325- విజయవాడ నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్‌లలో షాపు లీజుదారుల పేరు మార్చవలెనన్న ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు 24 నెలల అద్దెను మ్యుటేషన్ ఛార్జీగా వసూలు చేయుచున్నారు. అయితే ప్రస్తుతమున్న లీజుదారులు వారి వయోభారము చేతనైననూ / అనారోగ్య కారణముల వల్లనైననూ వారి వారసులకు గాని లేక కుటుంబ సభ్యులలో ఎవరి పేరుతోనైనా షాపు లీజుదారుని పేరు మార్పు చేయవలెనన్న ప్రస్తుతము వసూలు చేయుచున్న 24 నెలల ఆద్దెకు బదులుగా 6 నెలల అద్దెను మ్యుటేషన్ ఛార్జీలుగా వసూలు చేయుటకు ప్రతిపాదించడమైనది.

శ్రీ బుద్దా జగన్నాధం, 25వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

83/326- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అభివృద్ధి కొరకు, నగరపాలక సంస్థకు చెందిన 13 షాపులను తొలగించినారు. వారికి ప్రత్యామ్నాయంగా షాపులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఖాళీ చేయించినాము. కానీ ఇప్పటి వరకు వారికి ఎటువంటి షాపులు కేటాయించలేదు. దీనివలన కార్పోరేషన్ ఆదాయం కూడా పోయినది. దయచేసి 13 షాపుల కొరకు అనువైన స్థలము చూసి అందులో షాపులు నిర్మాణములు చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

84/327- ఇండివిడ్యువల్ గృహ నిర్మాణాలు చేసుకొనే వారికి వర్తించే 2వ ఫ్లోర్ మార్ట్‌గేజ్ చేయాలనే నిబంధనలతో కూడిన జి.ఓ.నెం.678ని రద్దుపర్చవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

85/328- విజయవాడ నగరపాలక సంస్థలో 200 మంది N.M.R. కార్మికులు గత 20 సంవత్సరముల నుండి పనిచేయుచున్నారు. వారు వివిధ కేటగిరీలలో విద్యార్హతలు కల్గి వున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2008, నవంబరు నుండి మినిమమ్ టైమ్-స్కేలు వేతనాలు పొందుచున్నారు. వివిధ విభాగాలలో నగరపాలక సంస్థ నందు షుమారు 500 ఖాళీ పోస్టులు ఉండి, ప్రస్తుతం పనిచేయు ఉద్యోగులు పని భారంతో ఇబ్బందులుపడుతూ అభివృద్ధి కుంటుపడుతుంది.

JNNURM పథకం అభివృద్ధి పనుల నిర్వహణకు అవసరమైన ఎంప్లాయీస్‌ని టెండర్ల ద్వారా కాంట్రాక్టు పద్దతిలో నియమించుచున్న విధానం జరుగుచున్నది. దీనివలన అభివృద్ధి పనులపై భద్రత కొరవడుచున్నది. కానీ గత 20 సంవత్సరాల నుండి నగరపాలక సంస్థను నమ్మి, వివిధ విద్యార్హతలు వుండి పనిచేస్తున్న టైమ్-స్కేలు ఎంప్లాయీస్‌ని, ఖాళీగా వున్న పోస్టులలో వారి వారి విద్యార్హతలనుబట్టి నియమించడానికి అవకాశం ఉన్నది. ప్రస్తుతం పనిచేస్తున్న ఎంప్లాయీస్ ద్వారానే ఆ విధంగా ఖాళీ పోస్టులు భర్తీ చేయడం వలన నగరపాలక సంస్థపై ఎలాంటి ఆర్థిక భారం ఏర్పడదు. పనిచేస్తున్న వారి సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకొనుట వలన ప్రస్తుత ఉద్యోగుల పనివత్తిడి తగ్గించే వీలు ఏర్పడి అభివృద్ధి పురోగమిస్తుంది. కావున నగరపాలక సంస్థలో ఉన్న ఖాళీ పోస్టులను నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మినిమమ్ టైమ్ స్కేలు ఎంప్లాయీస్ ద్వారా వారి వారి విద్యార్హతలుబట్టి రెగ్యులర్ నియామకం పోస్టులుగా చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

86/329- నిత్యావసర వస్తువులపై విధించిన వ్యాట్ వలన పేద మధ్య తరగతి ప్రజల జీవన వ్యయం పెరిగి తీవ్ర ఇబ్బందులకు గురయ్యే స్థితి వున్నందున నిత్యావసరాలపై పెంచిన వ్యాట్ ట్యాక్స్‌ను పూర్తిగా రద్దుపర్చాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

87/330- నగరంలోని హాకర్లకు గుర్తింపు కార్డులు మంజూరు చేసే ప్రక్రియను చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

88/331- నగరపాలక సంస్థలో చెత్త సేకరణకై కొనుగోలు చేసిన డంపర్ ప్లేసర్లను (S.C. కార్పోరేషన్ ద్వారా) డ్వాక్వా గ్రూపుల వారికి కేటాయించారు. రుణ బకాయిలు చెల్లించినప్పటికీ ఆ వాహనములను సంబంధిత అద్దె బకాయిలను ఆయా గ్రూపులకు చెల్లించడం జరుగలేదు. కావున ఆయా గ్రూపుల వారికి అద్దె చెల్లించి వాహనాలు అప్పగించి లబ్దిదారులతో అగ్రిమెంట్ చేయుటకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

89/332- 36వ డివిజన్, వించిపేట ఏరియాలో 2 లక్షల గ్యాలన్ల వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న ఇంటిలో ఉన్న ట్యాప్‌లకు మోటార్లు వేయకపోతే నీరు రావటం లేదు. గత 30 సంవత్సరముల క్రిందట వేసిన వాటర్ లైన్లు పగిలిపోయినవి. ఈ క్రింద ఉదహరించిన ప్రదేశములలో నూతన పైపు లైన్లు వేయవలసినదిగా కోరుచున్నాను :

1) నారాయణ స్వామి వీధి, 2) బీడీ సాహెబ్ వీధి, 3) కట్టా వారి వీధి, 4) కొప్పల వారి వీధి, 5) ఏనుగుల వారి వీధి, 6) మదిర వారి వీధి, 7) ఇస్మాయిల్ వీధి, 8) అంబేద్కర్ రోడ్డు నందు నూతన పైపు లైన్లు వేసి ప్రజల ఇబ్బందులు తీర్చవలెను.

శ్రీమతి కాజ సరోజ, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

90/333- 19వ డివిజన్‌లో యు.జి.డి. వేసిన రోడ్లలో సి.సి. రోడ్లు వేయాలి. యు.జి.డి. వేసి దాదాపుగా సంవత్సరం అవుతున్నది. కానీ ఇంత వరకు సి.సి. రోడ్లు వేయలేదు. దాని వలన రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నవి. అక్కడ స్థానిక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. వర్షం వస్తే నీళ్ళు నిలబడిపోతున్నవి. అందుకని సి.సి. రోడ్లు త్వరగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

91/334- 19వ డివిజన్‌లో సిమ్మతోట కొండ ప్రాంతములో మెట్లు, రోడ్లు దెబ్బతిన్నవి. యు.జి.డి. వేసిన రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నవి. అక్కడ ప్రజలు నడవటానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. అందుకని యు.జి.డి. వేసి చాలా కాలం అవుతున్నది. కానీ ఇప్పుడు మెట్లు, రోడ్లు సరిగా వేయలేదు. అందుకని సి.సి.రోడ్లు, మెట్లు ఏర్పాటు చేయమని ప్రతిపాదన చేయుచున్నాను.

శ్రీమతి కొప్పురవు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

92/335- 59వ డివిజన్‌లోని ప్రజాశక్తి నగర్, రాధానగర్, యన్.యస్.సి. బోస్ నగర్‌లోని కార్పోరేషన్ స్థలాలకు కాంపౌండ్ వాల్ కట్టుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

93/336- స్వర్గపురి నందు మృత దేహాలు నిల్వవుంచు ఎ.సి. బాక్స్‌లు రాకపోకలకు, సాధారణ ప్రజానీకం ఉపయోగార్థం మినీ వ్యాను ఏర్పాటుచేసి, తెల్ల రేషన్ కార్డుదారులుకు ఉచిత రవాణా సదుపాయం కల్పించవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

94/337- నూజివీడు రోడ్డు ప్రధాన రహదారి పైపుల రోడ్డు నుండి మున్సిపల్ లిమిట్స్ వరకు గ్రీనరీ ఏర్పాటుచేసి ఆ భాగమునకు డివైడరునకు ఐరన్ గ్రిల్ ఏర్పాటుచేసి ఎత్తు పెంచాల్సినదిగా కోరుచున్నాను.

95/338- 56వ డివిజన్ పాత పాయకాపురం సంప్ హౌస్ నుండి వెళ్ళే ప్రధాన మురుగు కాలువను సి.సి. డ్రైనుగా కట్టవలసినదిగా కోరుచూ ఈ డ్రైను ప్రధానముగా 55, 57, 58, 59 డివిజనులకు ప్రవహించు వర్షపు నీరు మరియు మురుగు నీరు పోవుచున్నది. ఇది కచ్చా డ్రైనుగానే వున్నది. కావున సి.సి. డ్రైనుగా నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

* * *

96/339- శ్రీ దోనేపూడి శంకర్, 49వ డివిజన్ కార్పోరేటర్, విజయవాడ నగరపాలక సంస్థ, దేశంలో మరే ఇతర నగరపాలక సంస్థ నిర్వహించని విధంగా యువజనోత్సవములను నిర్వహించిన ఘన చరిత్ర ఉంది. నగర ప్రధమ మేయరు శ్రీ టి. వెంకటేశ్వరరావు గారి స్ఫూర్తితో యువజనోత్సవములు కొంత కాలం నిర్వహించడం జరిగినది. కానీ ఇటీవల కాలములో యువజనోత్సవములు 2005-2009 వరకు ఒక్క సంవత్సరము కూడా నిర్వహణ జరగలేదు. కనీసం ఇప్పటికైనా నగరపాలక సంస్థ జరపాలని ప్రతిపాదించడమైనది.

సదరు విషయముపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.13/41, తేది.10-11-2009న ప్రతిపాదనను ఆమోదించియున్నారు.

కావున 2009-2010 సంవత్సరపు బడ్జెట్ నందు యువజనోత్సవములు నిర్వహించుటకుగాను రూ.22 లక్షలు పొందుపరచబడియున్నదని తెల్పుతూ, కావున యువజనోత్సవములు నిర్వహించు విషయముపై కౌన్సిల్ వారి నిర్ణయమును కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.DS-105093/2010)

97/340- విజయవాడ నగరపాలక సంస్థ వారు నగరములో ఉత్పత్తి అవుతున్న చెత్తను పాతపాడు ఏరియాలోని పిట్ నెం.10 నందు పాతపాడు గ్రామ పంచాయితీ వారి అనుమతితో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోలు బోర్డు వారి నిబంధనల ప్రకారము సైంటిఫిక్ పద్ధతిలో వేయుటకు పాతపాడు గ్రామ పంచాయితీ వారు ది.18-11-2009 వరకు ఆమోదించెదమని తెలిపిన 20 షరతులతో కూడిన ప్రతిపాదనను కౌన్సిల్ రిజల్యూషన్ నెం.434, ది.30-12-2008 నందు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ వారు ఆమోదించినారు. సదరు పాతపాడు పంచాయితీ వారు యిచ్చిన గడువు ది.18-11-2009తో ముగిసినందున పాతపాడు పంచాయితీ పరిధిలో పిట్ నెం.10 నందు చెత్త వేయవలెనన్న పంచాయితీ వారి ఆమోదము కావలసియున్నందున సదరు కాల పరిమితి పొడిగించుటకు పాతపాడు పంచాయితీ వారిని కోరగా వారు ది.18-12-2009న పాతపాడు పంచాయితీ కార్యాలయములో జరిగిన సాధారణ సమావేశములో పాతపాడులో పిట్ నెం.10 నందు సైంటిఫిక్ లాండ్ ఫిల్ పద్ధతిలో చెత్తను వేయుటకు ఒక సంవత్సర కాలము వరకు కాల పరిమితి పెంచుతూ పంచాయితీ వారు ఆమోదము తెలుపుతూ, ఈ క్రింది విధముగా తెలియజేసినారు.

"విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానము పొందిన కార్పోరేషన్ వారికి గ్రామ పంచాయితీ వారికి జరిగిన ఒప్పందము ప్రకారము అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించవలసినదిగా విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిని కోరుచూ ప్రధమముగా 9 సి.సి. రోడ్లు మరియు డ్రైన్లు జాబితాలో వివరించినవి నిర్మాణము చేయవలసినదిగాను మిగిలిన పనులు నిర్ణీత కాల పరిమితిలో పూర్తి చేయవలసినదిగా కోరడమైనది".

పాతపాడు గ్రామ పంచాయితీ పరిధి ఏరియాలోని పాతపాడు, సీతారామపురం, మంగళాపురం ఏరియాలో 9 సి.సి.రోడ్లు మరియు డ్రైన్‌లు అవసరమని భావించి, లోగడ విజయవాడ నగరపాలక సంస్థ వారికి గ్రామ పంచాయితీ వారికి జరిగిన ఒప్పందము ప్రకారము మరియు కౌన్సిల్ తీర్మానము ప్రకారము అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులకు డి.పి.ఆర్. లను VGTM UDA వారు తయారు చేసి JNNURM పథకము

క్రింద కేంద్ర ప్రభుత్వము వారి ఆమోదము పొందుటకు ఆలస్యము అగునందున, పాతపాడు పంచాయితీ వారు కోరినట్లు కనీసము ప్రధానమైన 9 సి.సి. రోడ్లు మరియు డ్రైన్ల ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయడమైనది.

ఈ 9 సి.సి. రోడ్లు మరియు డ్రైన్‌ల నిర్మాణములకు సుమారుగా Rs.48,50,000/- లు ఖర్చు అగును. కావున పాతపాడు పంచాయితీలోని 9 రోడ్లు మరియు డ్రైన్ల పనులు విజయవాడ నగరపాలక సంస్థచే చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది. (Rc.V1-12577 / 2007)

98/341- శ్రీ డి.వి.రమణ బాబు, 31వ డివిజను మరియు ఫ్లోర్ లీడరు సి.పి.ఐ గారు, కె.ఎల్.రావు నగర్, వరకాల మరియమ్మ వీధి కార్నర్‌లో ప్రముఖ ఇంజనీరు, పార్లమెంటు సభ్యునిగా, కేంద్ర మంత్రిగా బహుముఖ సేవలు అందించిన పద్మభూషణ్ డా. కె.ఎల్.రావు గారి జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు చేసుకొనుటకుగాను అనుమతి ఇవ్వవలసినదిగా అర్జీ దాఖలు చేయగా, ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు వారి తీర్మానం నెం.8/36, ది.10-11-2009 నందు సదరు ప్రతిపాదన ఆమోదించియున్నారు.

అందుపై డా.కె.ఎల్.రావు గారి విగ్రహం పెట్టుటకు ప్రతిపాదించిన స్థలము చర్చి వీధి మలుపులో రోడ్డు మార్జిన్ అయివున్నదనియు, సదరు రోడ్డు మాస్టర్ ప్లాను రోడ్డు కాదనియు, విగ్రహము ఏర్పాటు చేయవలెనన్న, కౌన్సిల్ వారి అనుమతితో ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ వారికి పంపవలసివున్నదని ఆఫీస్ రిమార్కుల నందు తెలిపియున్నారు.

కావున డా. కె.ఎల్.రావు గారి విగ్రహం, కె.ఎల్.రావు నగర్‌లోని చర్చి వీధిలో ఏర్పాటు చేయు విషయమై కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది. (ఆర్.సి.జి1-164443/2009)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

* * *

99/342- డైరెక్టరు, టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారు వారి లేఖ నెం.2525/2009/ఎమ్-4, తేది: 19-9-2009 నందు రాష్ట్రంలో గల మునిసిపల్ కార్పోరేషన్లలో అనగా కడప, నిజామాబాద్, కరీమ్‌నగర్, నెల్లూరు మొదలగు కార్పోరేషన్లలో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీము, లే-అవుట్ రెగ్యులరైజేషన్ స్కీము అమలుపరచుటకు మరియు అక్రమ కట్టడములు కనిపెట్టుట, ఆక్రమణలు తీసివేయుట మరియు అడ్వర్‌టైజ్‌మెంట్ టాక్స్ విధించి మరియు వసూలుచేయు విధులు నిర్వహించుటకుగాను టౌన్ ప్లానింగ్ ఆఫీసరు (ఆర్డినరీ గ్రేడ్) పోస్టును క్రియేట్ చేయుటకు ప్రభుత్వము వారు అనుమతించినందువలన విజయవాడ నగరపాలక సంస్థ నుండి కూడా ప్రతిపాదనలు పంపవలసినదిగా కోరిన మీదట ఈ ఆఫీసు లేఖ ఆర్.సి. సి1-152942/09, తేది: 22-10-2009 లేఖలో డైరక్టరు, టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారికి ప్రతిపాదనను పంపడమైనది. అందుకుగాను డైరక్టరు, టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారు వారి లేఖ నెం.2525/2009/ఎమ్-4, తేది: 19-9-2009లో కౌన్సిల్ వారి తీర్మానముతో తిరిగి ప్రతిపాదన సమర్పించవలసినదిగా కోరినారు.

అదే విధముగా విజయవాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో పని భారము విపరీతముగా పెరుగుచున్నందువలన, అలాగే JNNURM Housing, GIS మరియు రేషనలైజేషన్ ఆఫ్ హౌస్ నెంబరింగ్ మొదలగు స్కీములు అమలు చేయుటకు టెక్నికల్ సిబ్బంది కొరత ఉండుటవలన ఈ క్రింది పోస్టులు అదనముగా మంజూరు చేయవలసినదిగా కోరుచూ ఈ ఆఫీసు లేఖ ఆర్.సి.జి2-34764/06, తేది: 16-9-2008 నందు ప్రభుత్వము వారికి లేఖ వ్రాయడమైనది.

| | | |
|---|---|---|
| 1. డిప్యూటీ సిటీ ప్లానరు / డిప్యూటీ డైరక్టరు | -- | 1 పోస్టు |
| 2. అసిస్టెంట్ సిటీ ప్లానరు | -- | 1 పోస్టు |
| 3. టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్స్ (టి.పి.ఏ) | -- | 2 పోస్టులు |
| 4. టి.పి.బి.ఓ | -- | 2 పోస్టులు |
| మొత్తము : | | 6 పోస్టులు |

అందుచేత పైన పేర్కొనబడిన విధముగా విజయవాడ నగరపాలక సంస్థలో టౌన్ ప్లానింగ్ ఆఫీసరు (ఆర్డినరీ గ్రేడ్) పోస్టుతోపాటు పైన పేర్కొనబడిన 6 పోస్టులు అదనముగా మంజూరు చేయుటకున్నూ మరియు ఆ పోస్టులలో నియామకము చేయవలసినదిగా ప్రభుత్వము వారికి మరియు డైరక్టరు, టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారికి ప్రతిపాదన పంపుటకు తీర్మానించవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి1-152942/09).

100/343- 2009వ సంవత్సరం ఆగస్టు నెలలో సుబ్బరామయ్య వీధి అవుట్ ఫాల్ డ్రైన్ మరియు రైల్వే ట్రాక్ క్రింద చెత్త అడ్డుపడుట వలన, సుబ్బరామయ్య వీధికి చుట్టు ప్రక్కన ఉన్న ఒన్ టౌన్ ప్రాంతము జలమయమయినది. సుమారు 40 గంటల ప్రయాస తర్వాత రైల్వే స్టేషను నందు 7 మరియు 8వ ప్లాట్ ఫారమ్స్ మధ్య ఉన్న రైల్వే ట్రాకుల మధ్య మరియు నెహ్రూ రోడ్డులోను ప్రత్యేకముగా డ్రైను పైభాగము తొలగించి ఆ ప్రదేశములలో అడ్డుపడిన చెత్తను కంప్రెషర్లతో కదిలించి బయట నుండి ఫ్రైక్లెయిన్లతో ఫోర్సు చేయుట వలన, బ్లాక్ తొలగించుట జరిగినది. గాంధీ పర్వతము నుండి రైల్వే స్టేషను రోడ్డు తూర్పు భాగము వరకు మొత్తము డ్రైయిన్ అంతయూ రైల్వే ట్రాకుల క్రింద క్లోజ్డ్ డ్రైయిన్‌గా ఉండి కనీసపు తనిఖీ చేయుటకు కూడా ఎటువంటి అవకాశము లేకపోవుట వలన, డ్రైనులో ఏ భాగములో చెత్త అడ్డుపడుచున్నది

తెలియుట లేదు. అందువలన ఆ అవుట్ ఫాల్ డ్రైనుకు ప్రత్యామ్నాయ డ్రైను నిర్మించు నిమిత్తము, దానికి కావలసిన సర్వేచేసి, సమగ్ర ప్రాజెక్టు నివేదిక సమర్పించుటకు మెస్సర్స్ ఆర్వీ అసోసియేట్స్, హైదరాబాదు వారికి పని అప్పగించుట జరిగినది. మెస్సర్స్ ఆర్వీ అసోసియేట్స్, హైదరాబాదు వారు యింద్రకీలాద్రి పర్వతమునకు తుర్పు భాగమున చిట్టినగర్ వరకు ఉన్న ప్రాంతము మొత్తము సర్వేచేసి ప్రాధమిక రిపోర్టు నందు ఈ క్రింది ప్రత్యామ్నాయములు సూచించుట జరిగినది.

1) ప్రస్తుతము రైల్వే ట్రాకు క్రింద ఉన్న క్లోజ్డ్ డ్రైను, రాతి కట్టుతో కట్టబడి, డ్రైను నీరు చెత్తా చెదారములతో నిండి ఉండుట వలన రాతి గోడలకు పై భాగమున చెత్త పట్టుట వలన డ్రైన్ బ్లాక్ అగుట జరుగుచున్నది మరియు ఆర్.సి.సి. స్లాబ్ పాడయి, క్రింద భాగమున స్టీల్ ఊసలు బయట పడుట వలన ఆ భాగమునందు కూడ చెత్త పట్టుట వలన కూడా డ్రైను బ్లాక్ అగుట జరుగుచున్నది. కావున రైల్వే ట్రాకు క్రింద ప్రస్తుతము ఉన్న రాతి కట్టడపు డ్రైయిన్ మరియు ఆర్.సి.సి. డ్రైనుకు ప్రత్యేక మరమ్మత్తులు.
2) ప్రధాన డ్రైను నుండి కొంత డ్రైను నీరు, బాబూ రాజేంద్ర ప్రసాద్ రోడ్డు నందు జెండా చెట్టు నుండి వస్త్రలత మీదుగా డ్రైను నిర్మించి కృష్ణా నది ప్రధాన కాలువకు మళ్లించుట.
3) ప్రస్తుతము రైల్వే ట్రాకు క్రింద ఉన్న క్లోజ్డ్ డ్రైనుకు సమాంతరముగా మరియొక బాక్స్ కల్వర్టు నిర్మించుట.

ఈ ప్రాధమిక నివేదిక గౌరవ మేయరుగారు, డిప్యూటీ మేయరుగారు, ఫ్లోర్ లీడర్లకు, ఒన్‌టౌన్ కార్పోరేటర్లుకు వివరించగా వారు మరికొన్ని ప్రత్యామ్నాయ మార్గములు సూచించి, వాటి అనుకూలతను పరిశీలించమనిరి. వేరే ప్రత్యామ్నాయ పద్దతులు లేకపోతే, రైల్వే శాఖపై వత్తిడి పెంచి, బాక్స్ కల్వర్టు నిర్మించేలా చర్యలు తీసుకొను విధముగా ప్రాజెక్టు నివేదిక యివ్వవలసినదిగా సూచించుట జరిగినది. అందులకు మెస్సర్స్ ఆర్వీ అసోసియేట్స్ వారు అంగీకరించి, వారు సూచించిన విధముగా పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించుటకు అంగీకరించినారు.

మెస్సర్స్ ఆర్వీ అసోసియేట్స్, హైదరాబాదు వారు సమగ్ర నివేదిక సమర్పించిన పిదప, దానిని పరిశీలించి తిరిగి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వములకు JNNURM పథకము క్రింద ఆమోదము పొందుటకు కొంత సమయము పట్టునందున మెస్సర్స్ ఆర్వీ అసోసియేట్స్, హైదరాబాదు వారిని, మధ్యంతరముగా కొన్ని సూచనలు కోరగా వారు ప్రస్తుతము ఉన్న రాతి కట్టడం డ్రైనును కెమికల్ ట్రీట్‌మెంటు ద్వారా బలోపేతం చేయుటకు అంచనాలు సమర్పించిరి. రాబోవు వర్షా కాలములోపల, ప్రస్తుతము రైల్వే ట్రాకు క్రింద ఉన్న రాతి కట్టడపు డ్రైను మరియు ఆర్.సి.సి. డ్రైనుకు ప్రత్యేక మరమ్మత్తులు చేపట్టి చెత్తతో కూడిన మురుగు నీరు ఏ విధమైన ఆటంకములు లేకుండా ప్రవహించుటకు వీలుగా చేయుటకు, సుమారు రూ.3.00 కోట్లు ఖర్చు చేసి సదరు పనులను చేయుటకు మంజూరు చేయు నిమిత్తం కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E11-10196 / 2006)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.04-02-2010 గురువారము ఉదయము గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీమతి అన్నే ప్రసన్న
6. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి తాడి శకుంతల
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
13. శ్రీమతి కోగంటి విమల కుమారి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
16. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
17. శ్రీమతి కాజ సరోజ
18. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
19. శ్రీ దోనేపూడి కాశీనాథ్
20. శ్రీ కోరాడ రామ్మోహన రావు
21. శ్రీ బుద్దా జగన్నాథం
22. శ్రీ యలకల చలపతి రావు
23. శ్రీ ఖాధర్
24. శ్రీ పత్తి నాగేశ్వర రావు
25. శ్రీ తాజ్‌నోత్ దాసు
26. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
27. శ్రీమతి కోళ్ళ సుధారాణి
28. శ్రీ షేక్ కరీముల్లా
29. శ్రీమతి సుఖమంచి శైలజ
30. శ్రీమతి చిలకా సలోమి
31. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
32. శ్రీ బోయి సత్యబాబు
33. శ్రీ మహదేవు అప్పాజీ రావు
34. శ్రీమతి మల్లిక బేగం
35. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
36. శ్రీ కునుకు రాజశేఖర్
37. శ్రీమతి వీరమాచినేని లలిత
38. శ్రీ యాదల శ్రీనివాస రావు
39. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
40. శ్రీ సామంతపూడి నరసరాజు
41. శ్రీ మీసాల రాజేశ్వర రావు
42. శ్రీ దోనేపూడి శంకర రావు
43. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
44. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
45. శ్రీ ఎరుబోతు రమణా రావు
46. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
47. శ్రీ గోగుల రమణా రావు
48. శ్రీ చిగురుపాటి బాబూరావు
49. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
50. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
51. శ్రీమతి మురిపాల సత్యవతి
52. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

1. శ్రీ మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు.
2. శ్రీ జల్లి విల్సన్, శాసన మండలి సభ్యులు.

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ సంపర రామ్మోహన రావు
2. శ్రీమతి కడియం చారమ్మ

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

***

సంతాప తీర్మానములు :-

1. కేంద్ర సమాచార, ప్రసార మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రముఖ రాజకీయవేత్త, మూడు దశాబ్దాలపాటు దేశ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించిన శ్రీ పర్వతనేని ఉపేంద్ర గారు ది.16-11-2009న మరణించినారు. వారి మృతి దేశ రాజకీయాలకు తీరనిలోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

2. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యునిష్టు కురువృద్ధుడు, దేశ చరిత్రలోనే అరుదైన ఘనతగా 23 ఏళ్లపాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పాలించిన ఘనుడు, శ్రీ జ్యోతిబసు ది.17-1-2010న మరణించినారు. వారి మృతి దేశ రాజకీయాలకు తీరనిలోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

* * * *

1/244 ధృవపర్చటమైనది.

2/245 ప్రశ్నలు - జవాబులు

3/246 పున:పరిశీలన నిమిత్తము ఆఫీసు వారిని కోరతూ, పరిశీలన జరిగేటప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చి వారితో కలసి పరిశీలన చేసిన పిదప, కౌన్సిల్ ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

4/247 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

5/248 వాయిదా వేయడమైనది.

6/249 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

7/250 శ్రీమతి మేరీ సుజ్నాని, హిందీ పండిట్‌ను మానవతా ధృక్పధంతో తిరిగి విధులలోనికి తీసుకొనుచూ, ఆమెను సీనియారిటీ లిస్టులో చివరి ర్యాంక్‌లో ఉంచవలసినదిగా నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

8/251 మొదటి తప్పుగా భావించుచూ, విధించినటువంటి శిక్షను రద్దుపరచుచూ భవిష్యత్తులో విధి నిర్వహణలో ఏ విధమైన అలక్ష్యము ప్రదర్శించిన యెడల కఠినమైన శిక్షను విధించవలసినదిగా తీర్మానించడమైనది.

9/252 మొదటి తప్పుగా భావించుచూ, విధించినటువంటి శిక్షను రద్దుపరచుచూ భవిష్యత్తులో విధి నిర్వహణలో ఏ విధమైన అలక్ష్యము ప్రదర్శించిన యెడల కఠినమైన శిక్షను విధించవలసినదిగా తీర్మానించడమైనది.

10/253 మొదటి తప్పుగా భావించుచూ, విధించినటువంటి శిక్షను రద్దుపరచుచూ భవిష్యత్తులో విధి నిర్వహణలో ఏ విధమైన అలక్ష్యము ప్రదర్శించిన యెడల కఠినమైన శిక్షను విధించవలసినదిగా తీర్మానించుచూ శ్రీ ఎన్.వెంకట రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాధ్యతల నుండి తప్పించి హెల్త్ అసిస్టెంట్‌గా కొనసాగించుటకు తీర్మానించడమైది.

11/254 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

12/255 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

13/256 రికార్డు చేయడమైనది.

14/257 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

15/258 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

16/259 రికార్డు చేయడమైనది.

17/260 రికార్డు చేయడమైనది.

18/261 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

19/262 రికార్డు చేయడమైనది.

20/263 కమిషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

21/264 మేయర్ గారి అధ్యక్షతన సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఒక సమావేశము ఏర్పాటుచేసి పెన్షన్ అందుకుంటున్న పెన్షన్‌దారులకు ఎదురౌతున్న ఇబ్బందులను చర్చించి వాటిని తొలగించుటకు తగు నిర్ణయము తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

22/265 కమిషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

23/266 ప్రతిపాదన ఆమోదించడమైనది.

24/267 ప్రతిపాదన ఆమోదించడమైనది.

25/268 ప్రతిపాదన ఆమోదించడమైనది.

26/269 ప్రతిపాదన ఆమోదించడమైనది.

27/270 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

28/271 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

29/272 ప్రతిపాదన ఆమోదించడమైనది.

30/273 ప్రతిపాదన ఆమోదించడమైనది.

31/274 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

32/275 ప్రతిపాదన ఆమోదించడమైనది

33/276 ప్రతిపాదన ఆమోదించడమైనది.

34/277 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

35/278 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

36/279 ప్రతిపాదన ఆమోదించడమైనది

37/280 ప్రతిపాదన ఆమోదించడమైనది

38/281 & 71/314 ప్రతిపాదన ఆమోదించడమైనది

39/282 ప్రతిపాదన ఆమోదించడమైనది

40/283 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

41/284 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

42/285 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

43/286 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

44/287 ప్రతిపాదన ఆమోదించడమైనది

45/288 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

46/289 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

47/290, 57/300 & 84/327 ప్రతిపాదన ఆమోదించడమైనది

48/291 ప్రతిపాదన ఆమోదించడమైనది

49/292 ప్రతిపాదన ఆమోదించడమైనది

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.05-02-2010 శుక్రవారము ఉదయం గం.10.30 ని.లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షులవారైన గౌరవ మేయరు గారు ప్రకటించినారు.

సం./- డి.ఐజక్ బాబు,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- యం.వి.రత్నబిందు,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

వాయిదా అనంతరము ది.05-02-2010 శుక్రవారము ఉదయం గం.10.30 ని.లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

1. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు మరియు సభాధ్యక్షులు
2. శ్రీ ముసునూరి సుబ్బారావు
3. శ్రీమతి అన్నే ప్రసన్న
4. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
5. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
6. శ్రీమతి నల్లూరు ఉషారాణి
7 శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
8. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
9. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
10. శ్రీమతి కోగంటి విమల కుమారి
11. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
12. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
13. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
14. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
15. శ్రీమతి కాజ సరోజ
16. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
17. శ్రీ అడపా శేషగిరి
18. శ్రీ దోనేపూడి కాశీనాథ్
19. శ్రీ కోరాడ రామ్మోహన రావు
20. శ్రీ బుద్దా జగన్నాధం
21. శ్రీ యలకల చలపతి రావు
22. శ్రీ ఖాధర్
23. శ్రీ పత్తి నాగేశ్వర రావు
24. శ్రీ తాజ్‌నోత్ దాసు
25. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
26. శ్రీమతి కోళ్ళ సుధారాణి
27. శ్రీ షేక్ కరీముల్లా
28. శ్రీమతి సుఖమంచి శైలజ
29. శ్రీమతి చిలకా సలోమి
30. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
31. శ్రీ బోయి సత్యబాబు
32. శ్రీ మహదేవు అప్పాజీ రావు
33. శ్రీమతి మల్లిక బేగం
34. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
35. శ్రీ కునుకు రాజశేఖర్
36. శ్రీమతి వీరమాచినేని లలిత
37. శ్రీ యాదల శ్రీనివాస రావు
38. శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి
39. శ్రీ సామంతపూడి నరసరాజు
40. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
41. శ్రీ మీసాల రాజేశ్వర రావు
42. శ్రీ దోనేపూడి శంకర రావు
43. శ్రీ శిష్లా రామలింగ మూర్తి
44. శ్రీ ఎరుబోతు రమణా రావు
45. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
46. శ్రీ గోగుల రమణా రావు
47. శ్రీ చిగురుపాటి బాబూరావు
48. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
49. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
50. శ్రీమతి మురిపాల సత్యవతి
51. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u>:-

1. శ్రీ మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u>:-

1. శ్రీ కోరాడ విజయకుమార్
2. శ్రీమతి కడియం చారమ్మ

సభకు గౌ. డిప్యూటీ మేయరు శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్ గారు అధ్యక్షత వహించినారు.

***

| | |
|---|---|
| 50/293 & 54/297 | గతంలో చేసిన కౌన్సిల్ తీర్మానమును అమలుపరచుటకు నిర్ణయిస్తూ, ప్రస్తుతము ఈ అంశముపై తీర్మానము అవసరము లేదని తీర్మానించడమైనది. |
| 51/294 | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 52/295 | ప్రతిపాదన ఆమోదించడమైనది |
| 53/296 | ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది. |
| 55/298 | కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది. |
| 56/299 | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 58/301 | ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |

59/302 ప్రతిపాదన ఆమోదించడమైనది

60/303 ప్రతిపాదన ఆమోదించడమైనది

61/304 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

62/305 ప్రతిపాదన ఆమోదించడమైనది

63/306 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

64/307 గౌరవ సభ్యుల సూచనలు పరిగణనలోకి తీసుకొని కమీషనర్ గారు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

65/308 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

66/309 ప్రతిపాదన ఆమోదించడమైనది

67/310 ప్రజలకు కలుగచేయవలసిన సౌకర్యాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది

68/311 ప్రతిపాదన ఆమోదించడమైనది

69/312 ప్రతిపాదన ఆమోదించడమైనది

70/313 ప్రతిపాదన ఆమోదించడమైనది

71/314 ప్రతిపాదన ఆమోదించడమైనది

72/315 ప్రతిపాదన ఆమోదించడమైనది.

73/316 స్థాయీ సంఘము వారికి రిఫర్ చేయడమైనది.

74/317 & 75/318 అండర్ గ్రౌండ్ డ్రైయినేజి, నీటి మీటర్లు, ఎలక్ట్రిసిటి మొదలగు అంశములపై గౌరవ మేయర్ గారి అధ్యక్షతన అన్ని పార్టీల ఫ్లోర్‌లీడర్లతో కూలంకషముగా చర్చించిన తదుపరి కౌన్సిల్ ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

76/319 ప్రతిపాదన ఆమోదించుచూ గతంలో విజయవాడ నగరంలో లే-అవుట్ అప్రూవల్ కాని ప్రాంతాలను గుర్తించి 10 శాతం ఓపెన్ స్పేస్ కాస్ట్ వసూలుచేసి ప్లాన్‌లు మంజూరు చేయటం జరిగేది. అయితే ప్రస్తుతం సదరు పైన పేర్కొన్న ప్రాంతాలన్నీ అన్ని సదుపాయాలతో అభివృద్ధి చెందినవి. కావున అభివృద్ధి చెందిన ప్రాంతాలలో లే-అవుట్ అప్రూవల్ అయినదా? కాలేదా? అనే అంశమును పరిగణలోకి తీసుకోకుండా B.P.S. స్కీములో ప్రభుత్వం వారు విధించిన ఫీజులు చెల్లించిన వారికి వెంటనే ప్లానులు మంజూరు చేయవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

77/320 ప్రతిపాదన ఆమోదించడమైనది.

78/321 ప్రతిపాదన ఆమోదించడమైనది.

79/322 ప్రతిపాదన ఆమోదించడమైనది.

80/323 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

81/324 ప్రతిపాదన ఆమోదించడమైనది.

82/325 సదరు అంశముపై చర్చించి తగు నిర్ణయము తీసుకొనుటకు స్థాయీ సంఘ సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

83/326 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

85/328 టైమ్ స్కేలు ఉద్యోగస్తులను ఖాళీగావున్న పోస్టులలో వారి వారి అర్హతలనుబట్టి వారి సేవలను ఉపయోగించుకోవలసినదిగాను, వారిని రెగ్యులర్ నియామకము నిమిత్తము కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

86/329 రాష్ట్ర ప్రభుత్వానికి రిఫర్ చేయవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

87/330 ప్రతిపాదన ఆమోదించడమైనది.

88/331 కమీషనర్‌గారు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

89/332 కమీషనరు గారు పరిశీలించి తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

90/333 ప్రతిపాదన ఆమోదించడమైనది.

91/334 ప్రతిపాదన ఆమోదించడమైనది.

92/335 ప్రతిపాదన ఆమోదించడమైనది.

93/336 నిరాకరించడమైనది.

94/337 గ్రీనరీ ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది.

95/338 ప్రతిపాదన ఆమోదించడమైనది

96/339 యువజనోత్సవములు నిర్వహించుటకు నిర్వహణ తేదీలను, విధ్యార్ధుల పరీక్షలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయించుటకు ఆమోదిస్తూ, ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారికి అధికారమిస్తూ తీర్మానించడమైనది.

97/340 ఆమోదిస్తూ, ప్రాధాన్యతా క్రమంలో విడి విడిగా పనులు చేపట్టుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

98/341 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

99/342 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

100/343 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌ. డిప్యూటీ మేయరు గారు రాత్రి గం.6.50 ని.లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

సం./- డి.ఐజక్ బాబు,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్,
డిప్యూటీ మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.